ప్రజాశక్తి

బుధవారం 3 సెప్టెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

సీజనల్ వ్యాధుల విజృంభణ

వేలల్లో పెరుగుతున్న జ్వరాలు, మలేరియా పీడితులు సంఖ్య - గ్రామాల్లో పారిశుధ్యం అధ్వానం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అధిక వర్షాలు కురవడంతో పారిశుధ్యం క్షీణించి వ్యాధుల విజంబిస్తున్నాయి. వైరల్ జ్వరాలు, టైఫాయిడ్, డెంగీతో ఆస్పత్రులకు వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. గత పది రోజులు కాలంలో గుంటూరు జిల్లాలో 58 మంది డెంగీ వ్యాధితో బాధపడుతున్నారు. వీరిలో గుంటూరు కార్పొరేషన్ పరిధిలో 30 మంది వరకు ఉన్నారు. మంగళగిరి తాడేపల్లి, పెదకాకాని తదితర ప్రాంతాల్లోనూ డెంగీ బాధితులున్నట్లు వైద్య వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో అసాధారణ మరణాలు సంభవిస్తున్నాయి.

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన జ్వర పీడితులకు ప్లేట్ లేట్స్ అందుబాటులో లేవని వాపోతున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది సీజనల్ వ్యాధుల బారిన ఎక్కువ మంది పడుతున్నారు. ప్రధానంగా జులై, ఆగస్టు నెలల్లో అధిక వర్షాలతో రోడ్లపై మురుగునీరు పారటం, దోమల బెడద పెరగటం, కాల్వల్లో పూడిక తీయకపోవడం, పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారడం వల్ల కూడా గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో 2 వేల మంది మలేరియా బారిన పడినట్టు తెలిసింది. వైరల్ ఫీవర్‌లు వేల సంఖ్యలో నమోదవుతుండగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు రోగులు తాకిడి పెరిగింది.

గుంటూరు జిల్లా పెదకాకాని మండలం వెనిగళ్లలో ఓ వీధి దుస్థితి

పల్నాడు జిల్లా అమరావతితో రహదారి వెంట వ్యర్థాలు

పల్నాడు జిల్లాలో టైఫాయిడ్, డెంగీ, వైరల్ జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారు. పారిశుధ్య నిర్వహణ, తాగునీటి కాలుష్యం వల్ల వ్యాధులు విజంభిస్తున్నాయి. తాగునీటి కాలుష్యం వల్ల జలుబు దగ్గుతో మొదలైన వ్యాధులు చివరికి వివరాలకు దారితీస్తున్నాయి. వివిధ ఆసుపత్రులకు వస్తున్న రోగుల సమాచారం ప్రకారం గత పది రోజుల కాలంలో దాదాపు 5 వేల మంది వైరల్ జ్వరాలు బారిన పడ్డారు. మరికొన్ని వేలమంది ఆర్ఎంపీలు, ఔషధ దుకాణాల వారు ఇచ్చే మందులతో చికిత్సలు పొందుతున్నారు. వైరల్ జ్వరాలతో పాటు కొన్ని ప్రాంతాల్లో టైఫాయిడ్, డెంగీ కేసులు పెరుగుతున్నాయి. మాచర్ల, వినుకొండ, గురజాల, సత్తెనపల్లి, చిలకలూరిపేట తదితర ప్రాంతాల్లో ఈ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. సీజనల్ వ్యాధులపై వైద్య ఆరోగ్యశాఖ, మునిసిపల్, పంచాయతీరాజ్ శాఖలతో ఉన్నతాధికారులు కనీసం సమీక్ష చేసిన దాఖలాల్లేవు. పంచాయతీలకు ఇటీవల కాలంలో 15వ ఆర్థిక సంఘం నిధులు జమవుతున్న పారిశుధ్య నిర్వహణపై దృష్టి పెట్టడం లేదు.

15న రైతు సంతకాలతో మోడీకి వినతి

పత్తి దిగుమతిపై సుంకాల రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి : రైతుసంఘం

ప్రజాశక్తి - తాడికొండ

రైతులతో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

అమెరికా నుండి పత్తి దిగుమతులపై ఉన్న 11 శాతం సుంకాన్ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని రైతుసంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ అంశం మీద ప్రధానిపై రైతుల ఒత్తిడి తేవాలన్నారు. తాడికొండ, పొన్నెకల్లు గ్రామాల్లో సంఘం నాయకులు మంగళవారం పర్యటించి పత్తిరైతులకు జరుగుతున్న నష్టంపై మాట్లాడారు. దేశంలోని పత్తిరైతులకు తీవ్ర అన్యాయం చేసేలా కేంద్రం నిర్ణయం తీసుకుందని, పత్తిని చాలా తక్కువ ధరకు మన రైతులు అమ్ముకోవాల్సిన దుస్థితి వస్తుందని చెప్పారు. ఇదే జరిగితే రైతులు దివాళా తీస్తారన్నారు. ఇప్పటికే రైతు ఆత్మహత్యల్లో పత్తిరైతులే అధికమని గుర్తు చేశారు. గుంటూరు జిల్లాలో తెల్ల బంగారంగా పత్తిని బ్రిటిష్ కాలం నుండి పండిస్తున్నారని చెప్పారు. సుంకాల రద్దు వల్ల పత్తి మిల్లులు, స్పిన్నింగ్ మిల్లులు కూడా, వ్యాపారులు కూడా దెబ్బతింటారని చెప్పారు. లక్షల మంది ఉపాధి కోల్పోతారన్నారు. ఈ నేపథ్యంలో రైతుల కష్టనష్టాలను తెలియజేస్తూ ఈనెల 15న ప్రధాని మోడీకి అన్ని గ్రామాల రైతుల సంతకాలతో రైతు సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం పంపించచనున్నట్లు చెప్పారు. క్వింటాళ్ పత్తికి రూ.10075 మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి సిహెచ్.భాస్కరరావు, నాయకులు ఎర్ర నరసింహారావు, టి.శ్రీనివాసరావు, కె.బుచ్చిరెడ్డి, మస్తాన్ సాహెబ్, వసంతరావు పాల్గొన్నారు.

కృష్ణా పశ్చిమ డెల్టా ఆధునీకరణకు రూ.7.32 కోట్లు

కాల్వల వారీగా నిధులు మంజూరు చేస్తూ

ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

2 లో

రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకు దుర్మరణం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

వెంకటేశ్వర్లు (ఫైల్)

భార్గవ్ (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకు దుర్మరణం పాలైన ఘటన మండలంలోని మేరికపూడిలో గుంటూరు - కర్నూలు రహదారిపై మంగళవారం జరిగింది. స్థానికులు వివరాలు ప్రకారం.. నరసరావుపేట డిపోకు చెందిన ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు గుంటూరు నుంచి నరసరావుపేట వెళుతోంది. మేరికపూడికి చెందిన రుసుం భార్గవ్ (25), అతని తండ్రి వెంకటేశ్వర్లు (70) ద్విచక్ర వాహనంపై నరసరావుపేట వైపు వస్తున్నారు. బస్సు మేడికపూడి గ్రామంలోకి వెళ్తున్న క్రమంలో ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న భార్గవ్ వేగంగా వచ్చి బస్సును ఢీకొట్టాడు. బైక్‌పై ఉన్న తండ్రీకొడుకులిద్దరూ కిందపడడంతో భార్గవ్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలపాలైన వెంకటేశ్వర్లును 108 ద్వారా నరసరావుపేట ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా కొద్దిసేపటికి మృతి చెందారు. మృతదేహాలను నరసరావుపేటలోని ప్రభుత్వాస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఘటనా స్థలిని ఫిరంగిపురం ఎస్ఐ శ్రీనివాసరావు పరిశీలించి కేసు నమోదు చేశారు. అవివాహితుడైన భార్గవ్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ వ్యవసాయంలో తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. వీరి సొంతూరు పల్నాడు జిల్లా నకరికల్లు మండలంలోని కుంకలగుంట కాగా కొన్నేళ్లుగా మేరిపూడిలో నివాసం ఉంటున్నారు. భర్తతోపాటు చేతికందివచ్చిన కొడుకు మృతితో వెంకటేశ్వర్లు భార్య పార్వతి గుండెలు పగిలేలా రోధించిన తీరు అందర్నీ కంటతడి పెట్టించింది.

మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

ప్రభుత్వ విద్యను కాపాడుకోవాలి

- యూనివర్సిటీల్లో ఖాళీలు భర్తీ చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా విస్తృత సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ రంగంలోనే అందరికీ విద్య అందుతుందని, ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం విద్యార్థులు పోరాడాలని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. స్థానిక బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా విస్తృత సమావేశం మంగళవారం నిర్వహించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల ఫలితంగా దేశంలో ఉన్నత విద్య ప్రైవేటీకరణ అయ్యిందని, పేదలకు విద్య అందుబాటులో లేదని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో 17 ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, ఆయా యూనివర్సిటీలో గత 15 ఏళ్ల నుండి నియామకాలు లేకపోవటంతో అకడమిక్ క్షీణత ప్రారంభమైందని చెప్పారు. ప్రొఫెసర్లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ల పోస్టులు 4 వేల ఖాళీలు ఉన్నాయని తెలిపారు. కొన్నిచోట్ల కాంట్రాక్ట్, గెస్ట్ ఫ్యాకల్టీతో బోధన చేయిస్తున్నారన్నారు. వీసీలు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్ నియామకం పూర్తి రాజకీయ సిఫార్సులతో నిండిపోయిందన్నారు. మరోవైపు ప్రైవేటు యూనివర్సిటీలు పుట్టగొడుగుల్లా వెలుస్తూ విద్యార్థుల నుండి రూ.లక్షల ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. బ్రౌన్ ఫీల్డ్

2లో

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు తగ్గిన ఉధృతి

2 లో

ఈ నెలాఖరుకు సిఆర్‌డిఎ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం రాయపూడి వద్ద నిర్మిస్తున్న సిఆర్‌డిఎ ప్రధాన కార్యాలయాన్ని ఈనెలాఖరుకు ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ సూచన ప్రాయంగా చెప్పారు. అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (ఎడిసిఎల్) ఛైర్ పర్సన్ డి.లక్ష్మీపార్థసారథితో కలిసి సిఆర్‌డిఎ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి నారాయణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరుకు భవనం నిర్మాణం పూర్తి చేసి అప్పగిస్తామని నిర్మాణ సంస్థ ప్రతినిధులు చెప్పారని తెలిపారు. 3 లక్షల చదరపు అడుగులలో సిఆర్‌డిఎ కార్యాలయం, మరో లక్ష 60 వేల చదరపు అడుగుల్లో కొన్ని షెడ్‌ల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. 2014-19లోనే కార్యాలయం పనులు చాలావరకూ పూర్తయ్యాయని, వైసిపి ప్రభుత్వం మూడుముక్కలాటతో నిర్మాణాలు మధ్యలో నిలిచిపోయాయని అన్నారు. సిఆర్‌డిఎ కార్యాలయానికి అమరావతి నుంచి విజయవాడ వెళ్లాల్సి రావడం, కొన్ని మున్సిపల్ డీపార్టుమెంట్లు మంగళగిరి, తాడేపల్లిలో ఉండడం వల్ల పలు ఇబ్బందులు పడాల్సివస్తోందన్నారు. భవనాన్ని ప్రారంభించాక టౌన్ ప్లానింగ్, ఎడిసి, మెప్మా, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ భారత్, మున్సిపల్ మినిస్ట్రీ, డైరెక్టరేట్ తదితర విభాగాలన్నీ సిఆర్‌డిఎ కార్యాలయంలోకి వస్తాయని మంత్రి వెల్లడించారు. పాలనా సౌలభ్యం కోసం అమరావతిలో సిఆర్‌డిఎ కార్యాలయ భవనం ఏర్పాటు చేశామన్నారు.

కార్యాలయం లోపల పరిశీలిస్తున్న మంత్రి నారాయణ... కార్యాలయ భవనం (ఇన్‌సెట్‌లో)

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు తగ్గిన ఉధృతి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద నీటి చేరిక తగ్గింది. దీంతో మంగళవారం ప్రాజెక్టు 18 గేట్ల ద్వారా మాత్రమే నీటి విడుదల చేస్తున్నారు. గేట్లను 5 అడుగుల వరకు ఎత్తి 1,37,790 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుండి నాగార్జున సాగర్ జలాశయానికి 1,89,344 క్యూసెక్కులు వస్తుండగా మొత్తాన్ని ఔట్ ఫ్లోగా దిగువకు వదులుతున్నారు. కుడికాల్వలకు 10 వేల క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 5,156, ప్రధాన జల విద్యుత్ కేంద్రానికి 33,698, ఎస్ఎల్‌బిసికి 2400, వరద కాల్వకు 300 క్యూసెక్కులు చొప్పున విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయ నీటిమట్టం 585.80 అడుగుల వద్ద ఉంది. ఇది 299.7430 టీఎంసీలకు సమానం.

అమరావతిలో నేడు పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు - పెదపరిమి మధ్య పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. పొట్టి శ్రీరాములు మోమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6.8 ఎకరాల విస్తీర్ణంలో విగ్రహంతో పాటు మ్యూజియం, స్మృతివనం, ఆడిటోరియం నిర్మించనున్నారు.

ప్రభుత్వ విద్యను కాపాడుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

యూనివర్సిటీల పేరుతో గీతం, కోనేరు లక్ష్మయ్య, విజ్ఞాన్, విట్, ఎస్ఆర్ఎం, అమృత, మోహన్‌బాబు, అపోలో మొదలైన ప్రైవేట్ డీమ్డ్ యూనివర్సిటీల్లో టెక్నాలజీ కోర్సులే ఉన్నాయని, సామాజిక అంశాలకు సంబంధించిన కోర్సులు లేవని వివరించారు. సీట్ల భర్తీలో రిజర్వేషన్లు ఉండవని, ఫీజులపై, చేర్చుకునే విద్యార్థుల సంఖ్యపై ప్రభుత్వానికి నియంత్రణ ఉండట్లేదని అన్నారు. రాష్ట్రంలోని వందలాది ఇంజినీరింగ్, ఎంబిఎ, ఎంసిఎ, ఫార్మసీ కాలేజీలలో 90 శాతంపైగా ప్రైవేటు యాజమాన్యంలోనే ఉన్నాయని, వాటిల్లో విద్యా ప్రమాణాలపై తనిఖీ యంత్రాంగమే లేదని చెప్పారు. డిగ్రీ కాలేజీలో కూడా ప్రైవేటు రంగంలోనే అత్యధికంగా ఉన్నాయని, ఎయిడెడ్ కాలేజీలకు ప్రభుత్వ సహకారం లేక కునారిల్లుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ జిఓ 77 రద్దు చేసి పేద విద్యార్థుల ఉన్నత విద్యను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్‌లో, ప్రభుత్వ కాలేజిలు, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ పూర్వ జిల్లా కార్యదర్శి ఎన్.భావనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్.సమీర్, ఎం.కిరణ్, సహాయ కారదర్శి పవన్ కుమార్, యశ్వంత్ కమిటీ సభ్యులు సౌమ్య, అమృత, సింధుశ్రీ, హర్షిత, సాహితి పాల్గొన్నారు.

ఎర్రబాలెం యుపిహెచ్‌సికి శాశ్వత ప్రాతిపదికన డాక్టర్‌ను నియమించాలి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఎర్రబాలెం యుపిహెచ్‌సిలో పర్మినెంట్ డాక్టర్‌ను నియమించాలని సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన ఆశా డే సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ల జీతాలు పెంచాలని కోరారు. ఆశాల సంఘటిత ఆందోళన ఫలితంగా పలు డిమాండ్లను ప్రభుతవం అంగీకరించిందని చెప్పారు.

కృష్ణా పశ్చిమ డెల్టా ఆధునీకరణకు రూ.7.32 కోట్లు

కాల్వల వారీగా నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి - మంగళగిరి

కృష్ణా పశ్చిమ డెల్టాలో సాగు, మురుగునీటి కాల్వల ఆధునీకరణ కోసం రూ.7.32 కోట్లను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులిచ్చింది. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని దుగ్గిరాల మండలం కంఠంరాజు కొండూరు బ్రాంచ్ కెనాల్‌పై కల్వర్టు పునర్నిర్మాణానికి రూ.20 లక్షలు, రేవేంద్రపాడు వద్ద కెడబ్ల్యు బ్యాంక్ కెనాల్ హెడ్ స్లూయిస్ అప్ స్ట్రీమ్ రక్షణ గోడల మరమ్మతు, పునరుద్ధరణకు రూ.30.60 లక్షలు, దుగ్గిరాల వద్ద కెడబ్ల్యుడి ప్రధాన కాల్వపై కొమ్మమూరు హెడ్ స్లూయిస్ డి/ఎస్ వద్ద ఆప్రాన్ మరమ్మతులు, పునరుద్ధరణ నిమిత్తం రూ.51.30లక్షలు, రేవేంద్రపాడు కెడబ్ల్యు బ్యాంక్ కెనాల్ హెడ్ స్లూయిస్ డి/ఎస్ వద్ద రిటైనింగ్ వాల్స్ మరమ్మతులు, పునరుద్ధరణ నిమిత్తం రూ.77.30 లక్షలు, దుగ్గిరాలలోని కొమ్మమూరు కాల్వ కుడి ఒడ్డుకు రిటైనింగ్ గోడల మరమ్మతులు, పునరుద్ధరణకు రూ.51.60 లక్షలు, దుగ్గిరాలలోని అలీ నగర్ కొమ్మమూరు కాల్వ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.2.06 కోట్ల చొప్పున మంజూరు చేశారు. దీంతోపాటు గుంటూరు ఛానల్ ప్రధాన కాల్వపై గట్ల బలోపేతానికి రూ.73.90 లక్షలు, మంగళగిరి పరిధిలోని ఆత్మకూరు మేజర్‌లోని గుంటూరు ఛానల్‌లోని ఆఫ్ టేక్ స్లూయిస్ మరమ్మతులకు రూ.23.05 లక్షలు, మంగళగిరి నగరంలోని 16వ నంబరు జాతీయ రహదారి ఏపీఎస్పీ బెటాలియన్ కాంపౌండ్ నుంచి బైపాస్ సర్వీస్ రోడ్డు వరకు స్థానిక వాగుకు అత్యవసర పనుల నిర్మాణానికి రూ.42.10 లక్షలు, దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామ పరిధిలోని పాత టిబి డ్రెయిన్ పై రిటైనింగ్ వాల్ నిర్మాణం నిమిత్తం రూ.1.20 కోట్లు, దుగ్గిరాల మండలం దంతలూరు కోడు మీడియం డ్రెయిన్‌పై రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.36.62 లక్షల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

స్మార్ట్ కార్డులు రేషన్ సరుకుల కోసం మాత్రమే : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రేషన్ కార్డును గతంలో ప్రతిదానికీ ఉపయోగించే వారని, అయితే ఇప్పుడిస్తున్న స్మార్ట్ కార్డులు బియ్యానికి మాత్రమే పనిచేస్తుందని ఎమ్మెల్యే బి.రామాంజనేయులు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని 3వ సచివాలయం వద్ద స్మార్ట్ కార్డుల పంపిణీని ఆయన మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 15 వేల పై చిలుకు కార్డులు ఉన్నాయని, 2 లక్షల 11 వేల కేజీల బియ్యం పంపిణీ చేస్తుండగా ఇందుకు రూ.కోటి ఖర్చవుతోందని చెప్పారు. కొంత మంది బియ్యం అవసరం లేకపోయిన కార్డు పొందుతున్నారని, దాన్ని నివారించేందుకు ఇతర పథకాలకు ఉపయోగించడానికి వీల్లేకుండా స్మార్ట్ కార్డులు తెచ్చినట్లు చెప్పారు. కిలో రేషన్ బియ్యానికి ప్రభుత్వం రూ.40 ఖర్చు పెడుతుంటే వాటిని కొందరు రూ.8కి అమ్ముకుంటున్నారని, ఇది మంచిది కాదని అన్నారు. తహసీల్దార్ సుజాత మాట్లాడుతూ మండలంలో 15343 రేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. సివిల్ సప్లయ్ డీటి శివశంకర్ మాట్లాడుతూ స్మార్ట్ కార్డులను సచివాలయ సిబ్బంది కార్డుదారుల ఇళ్లవద్దకే వచ్చి ఇచ్చి ఇకెవైసి చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో వీఆర్ఓ ప్రసన్న, టిడిపి నాయకులు జి.వెంకటేశ్వరావు, సుబ్బారెడ్డి, బాగ్యారావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి -మేడికొండూరు

సత్తెనపల్లి మండలం భృగుబండ గ్రామానికి చెందిన పేద విద్యార్థిని గాడిదపాటి మౌనికకు 'స్ఫూర్తి ఫౌండేషన్' అండగా నిలిచింది. కష్టపడి చదివి ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించిన మౌనిక, గుంటూరులోని వివిఐటి కాలేజీలో ఉచిత సీటు పొందగలిగింది. ఆమె ఉన్నత చదువుకు కావాల్సిన అవసరాలకు తల్లిదండ్రుల పేదరికం అడ్డంకిగా మారింది. భార్య, ఇద్దరు ఆడపిల్లల చదువు భారాన్ని మోయలేక పొట్ట గడవని పరిస్థితి ఏర్పడింది. పెద్ద కూతురు డిగ్రీ చదివి పోటీ పరీక్షలకు సిద్ధమవుతుండగా, మౌనిక చదువును కొనసాగించడం వారికి కష్టంగా మారింది. స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి కడియాల శివప్రసాద్‌ను కలిశారు. స్పందించిన ఫౌండేషన్ రూ.80 వేలను మంగళవారం అందజేసింది.

తీసుకునే ఆహారంలో మార్పులే గుండెపోటుకు కారణం

ప్రజాశక్తి - తెనాలి

డాక్టర్ రామ్ కిషోర్‌ను సత్కరిస్తున్న క్లబ్ బృందం

నందుల పేట కవిరాజా పార్క్ వి జి కె భవన్‌లో మంగళవారం వాకర్స్ క్లబ్ సమావేశం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు గుత్తా వెంకటరత్నం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ వై రామ్ కిషోర్ పాల్గని 'గుండెపోటుకు కారణాలు- నివారణ చర్యలు' అంశంపై మాట్లాడుతూ 30 సంవత్సరాల పైబడిన వారిలో గుండెపోటు రావడానికి అవకాశం ఉందని, కేవలం తీసుకునే ఆహారంలో మార్పులే కారణమన్నారు. ఇతర దేశాలతో పోల్చితే మన దేశంలోనే గుండె సంబంధిత వ్యాధులు అధికమన్నారు. పరిమితమైన ఆహారంతో, క్రమం తప్పకుండా నడక, శారీరక వ్యాయామం ఉంటే గుండె జబ్బులను అధిగమించవచ్చునన్నారు. గుండె సంబంధిత వ్యాధుల నివారణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ కిషోర్ ను క్లబ్ తరపున సత్కరించారు. డాక్టర్ పి దక్షిణామూర్తి పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో కడియాల రవి, ఆనందయ్య, అబ్బాయ్య, ఎం.సత్యనారాయణ, నరసయ్య, సాంబశివరావు, సాయికృష్ణ పాల్గొన్నారు.

సగం జన్ ఔషధీ షాపులను బీసీలకు కేటాయించాలి : కేసన

ప్రజాశక్తి - మంగళగిరి

పేదలపై వైద్య భారం తగ్గేలా, నాణ్యమైన మందులను చౌకగా అందించేందుకు,జన ఔషధీ మందుల షాపు (జనరిక్ మెడికల్ షాపు)లను కనీసం ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని ఆ షాపులలో సగభాగం జనాభాలో సగంగా ఉన్న బీసీ నిరుద్యోగ యువతకు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. జనరిక్ మెడికల్ స్టోర్లు పెట్టుకునేందుకు అర్హత గల వెనుకబడిన తరగతులకు చెందిన బీసీ వర్గాల యువతీ-యువకులు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 50 శాతం సబ్సిడీతో, మిగతా 50 శాతం బ్యాంకు రుణాలతో షాపులు పెట్టుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించాలన్నారు. అనాదిగా సామాజిక అణచివేతకు- ఆర్థిక దోపిడీకి గురై,అన్ని రంగాలలో-అన్ని విధాల వెనుకబడిన బీసీ వర్గాల యువతను ఆదుకొని-అభివఅద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనన్నారు. పేదరిక నిర్మూలనకు-బడుగుల ఆర్థికాభివఅద్ధికి-నిమ్నకుల ఆత్మగౌరవ పెంపుకు,బీసీ యువతకు జన ఔషధీ దుకాణాల ఏర్పాటు ఎంతో దోహదకారి కాగలదన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా, బియ్యం కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి,రూ:25 లక్షల బీమా సదుపాయాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరారు.

బాండ్లు తీసుకుని విచారణకు హాజరుకాని రైతులు సంప్రదించండి

ప్రజాశక్తి - దుగ్గిరాల

శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం నుండి బాండ్లు తీసుకొనని వారు బాండ్లు తీసుకున్నప్పటికీ మార్కెటింగ్ యార్డ్లో జరిగిన విచారణ సమయంలో హాజరు కాని వారు వెంటనే సంప్రదించాలని సెక్రటరీ జెవి సుబ్బారావు తెలిపారు. 29 మంది బాండ్లు తీసుకొనని వారు ఉండగా 12 మంది బాండ్లు తీసుకున్నవారు విచారణకు హాజరు కాలేదని వారందరూ యార్డ్ సెక్రటరీని సంప్రదించాలన్నారు.

ఉద్యమ రిజిస్ట్రేషన్‌తో ఎన్నో లాభాలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఉద్యమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లయితే ప్రభుత్వం నుండి సబ్సిడీపై రుణాలు పొందటమే కాక పరిశ్రమల ఏర్పాటుకు అన్ని విధాల సహకారం అందుతుందని హౌసింగ్ పీడీ మరియు నియోజకవర్గ ప్రత్యేక అధికారి జేవిఎస్‌కెవి ప్రసాద్ అన్నారు. కుటీర పరిశ్రమలు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి ఆధార్ కార్డు లాగానే ఒక గుర్తింపు కార్డు ఇస్తారని తెలిపారు. పరిశ్రమలు పెట్టిన వారికి అన్ని రకాల సౌకర్యాలు అందిస్తామన్నారు. ప్రస్తుతం వ్యాపారాలు చేస్తున్నవారు వాటి పరిమితిని పెంచుకునేందుకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం మండల స్థాయి నుండి హాజరైన 60 మంది చేత రిజిస్ట్రేషన్లు చేయించారు. ఎంపీపీ షేక్ జబీన్ ఇన్చార్జి ఎంపీడీవో వి.చంద్రమోహన్, మండల ప్రోత్సాహక అధికారి కె.నాగేంద్రం సైదుల్లా పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయినిగా లక్ష్మీప్రసన్నకుమారి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక శారదా నికేతన్ ఓరియంటల్ హైస్కూల్లో హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పేర్నమిట్ట లక్ష్మీప్రసన్నకుమారి 2025 సంవత్సరానికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికయ్యారు. బాపట్ల జిల్లా కావూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో పనిచేస్తున్న లక్ష్మీప్రసన్నకుమారి డిప్యూటేషన్‌పై ప్రస్తుతం శారదా నికేతన్‌లో పనిచేస్తున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పట్టాభిపురంలో సీనియర్ సభ్యురాలుగా ఉంటూ అనేక సమాజహిత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గంటున్నారు.ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికైన సందర్భంగా లక్ష్మీప్రసన్న కుమార్‌ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనజ ఉషాకుమారి, ఉపాధ్యాయులు, జిల్లా లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ నూతలపాటి వీరప్రకాష్‌రావు, క్లబ్‌అధ్యక్షులు రాధా, కార్యదర్శి సునీత, కోశాధికారి ప్రసన్నకుమారి, ఇతర సభ్యులు అభినందనలు తెలిపారు.

విజేతలుగా నిలిచిన బాపట్ల ఎడ్ల జతలు

సబ్ జూనియర్ విభాగం విజేత బాపట్ల జిల్లా ఎడ్ల జత

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నందమూరి తారక రామారావు కమిటీ అధ్వర్యంలో జరుగుతున్న పశు బల ప్రదర్శన మంగళవారం జరిగిన సబ్ జూనియర్స్ విభాగం విజేతలుగా బాపట్ల జిల్లా ఎడ్లజతలు నిలిచాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుంటూరు జిల తెలుగుదేశం పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్ గెలుపొందిన ఎడ్లజత యజమానులకు బహుమతులు అందజేశారు. మరొక అతిథి జిడిసిసి చైర్మెన్ వడ్రణం హరిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన నందమూరి తారక రామారావు రైతు బిడ్డ. ఆయన పేరుతో జరిగే ఈకార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో మంగళవారం ఎంపీపీ షేక్ జబీన్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో దుగ్గిరాల వ్యవసాయ మార్కెటింగ్ యాడ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ మండల టిడిపి అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత టిడిపి నాయకులు కాసరనేని జస్వంత్ వాసిరెడ్డి శ్రీనివాసరావు పాల్గన్నారు.

దుగ్గిరాలలోని కార్డుల పంపిణీలో తెలుగు దేశం పార్టీ వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి గూడూరు వెంకటరావు తెలుగుదేశం పార్టీ నాయకులు గద్దె శ్రీనివాస్ నక్కచిరంజీవి వీఆర్వోలు వర్మ జైకాంత్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రేషన్ స్మార్ట్ కార్డులను తాడేపల్లి పట్టణంలోని పాల్కంపాడులో తహాశీల్దార్ డి. సీతారామయ్య ప్రారంభించారు. పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు పాల్గన్నారు. మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో రాజధానిలో భాగమైన పెనుమాక గ్రామంలో స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. తాడేపల్లి, పెనుమాక గ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్‌కార్డులు లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లి శేషు, పెనుమాక గ్రామ టిడిపి అధ్యక్షులుపాలెపు వీరేంద్రనాద్, అధికారు లతో కలసి ఇంటింటికి వెళ్లి కార్డుల పంపిణీ చేశారు. స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కూటమి ద్వారానే రాష్ట్రాభివృద్ధి

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కూటమి ప్రభుత్వం ద్వారానే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావు పేట పట్టణంలోని ప్రకాష్ నగర్ టౌన్ హాల్‌లో మంగళవారం స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభ ఘనంగా జరిగింది. నందమూరి హరికృష్ణ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. సీనియర్ నాయకుడు కొల్లి బ్రహ్మయ్య అధ్యక్షత వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించా మని, పెన్షన్ల పెంపుదల చేపట్టామని పేర్కొన్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆచంట సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మహిళను పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పనిచేస్తున్నారన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన్‌కృష్ణ, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, తిరుపతిలో పద్మావతి యూనివర్సిటీ నిర్మాణం వంటి అద్భుత పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అనంతరం 40 మందికి సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. యాక్సిడెంట్‌లో మరణించిన మూడు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున బీమా చెక్కులను పంపిణీ చేశారు. గడిచిన 16నెలల కాలంలో నరసరావుపేట నియోజకవర్గానికి సిఎం సహాయనిధి ద్వారా రూ.40 కోట్లను అందజేశామన్నారు.

వెనిగండ్ల పాఠశాలను సందర్శించిన అధికారులు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ని మంగళవారం మానిటరింగ్ అధికారుల బృందం సందర్శించింది. మధ్యాహ్న భోజనం అమలు, యండియం రికార్డుల పరిశీలన, పాఠశాల భౌతిక వసతుల లభ్యత, వనరుల సద్వినియోగం లీప్‌యాప్‌లో పాఠశాలకు సంబంధించిన వివిధ అంశాలను నిశితంగా పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.రాష్ట్ర స్థాయి అధికారుల బృందంతో పాటు మండల విద్యాశాఖాధికారి బి.వి.రమణయ్య పాల్గొన్నారు.

సైనిక సంక్షేమ నిధికి వితరణ

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని డ్వాక్రా మహిళలు సైనికుల వెల్ఫేర్ ఫండ్ కోసం తమ వంతు సాయంగా రూ.72250లను కలెక్టర్ నాగలక్ష్మికి అందజేశారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఏపిఎం బచ్చల రాజుకు సర్టిఫికెట్ అందించారు.డ్వాక్రా మహిళ దాతృత్వాన్ని కొనియాడారు.

వైద్య విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి దామర్ల నాంచారమ్మ ప్రాంగణంలోని పట్టణ పద్మ శాలియ బహుతమ సంఘం కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంఘం నాయకులు, పద్మశాలియ ప్రముఖులు ఆర్థిక సహకారంతో ఎంబీబీఎస్ సీటు సాధించిన పేద విద్యార్థిని వెనిగళ్ళ సాహిత్యకు 70 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి దామర్ల కుబేర స్వామి, నాయకుల చేతుల మీదగా సాహిత్యకు నగదు సాయం అందజేశారు. అనంతరం సంఘం ప్రధాన కార్యదర్శి దామర్ల మాట్లాడారు. సంఘం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు పేద విద్యార్థులలో ప్రతిభను ప్రోత్సహిస్తూ వారికి సహాయం అందిస్తూ ముందుకు వెళుతుందన్నారు. విద్యార్థిని సాహిత్య విద్యలో మరింత రాణిస్తూ ఉన్నత స్థాయికి చేరుకొని సమాజానికి, సామాజిక వర్గానికి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గుత్తికొండ ధనుం జయరావు, రామనాథం పూర్ణచంద్రరావు, గంజి రవీంద్రనాథ్, జన్నాదుల బిక్షారావు, బిట్రా భాస్కరరావు, దామర్ల ప్రసాద్, తిడా త్రిమూర్తులు, జన్నాదుల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఒ.యస్.నెం.749/2024 మరియు
ఐ.ఎ.నెం.890/2024

బిట్వీన్:
కనమర్లపూడి సత్యనారాయణ ...వాది (పిటీషనరు)
మరియు
కేసరపల్లి లక్ష్మీ వగైరాలు...ప్రతివాదులు(రెస్పాండెంట్లు)
టు,
D-1 (R-1): కేసరపల్లి లక్ష్మీ,భర్త.కాశీవిశ్వనాథ్,
D-2 (R-2) : గంగవరపు సుశీల,భర్త.బుజ్జిబాబు,
నివాసం:మల్లికార్జున పేట 4వలైను, గుంటూరు (సిటీ & జిల్లా),
D-4 (R-4): కెనటా అగ్నేష్,భర్త.వెంకట్, 1&4 ప్రతివాదుల నివాసం:డోర్ నెం.7-5-38, బొంగరాల బీడు 3వలైను, గుంటూరు (సిటీ & జిల్లా)

పై నెంబరు దావా నెం.749/2024లో 1, 2 & 4వ ప్రతివాదులు మరియు సదరు దావా లోని ఐ.ఎ.నెం. 890/2024 ఇన్ ఒ.యస్.నెం. 749/2024 పిటీషనులో 1, 2 & 4వ రెస్పాండెంట్లు అయిన అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు/నోటీసులు పంపించినను మీకు ముట్టనందున మీకు సమన్లు/నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.08-09-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:08-09-2025

ఎం.ఎ.షరీఫ్,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్,
రైలుపేట, గుంటూరు.

దావాసమన్లు
IN THE COURT OF THE HON'BLE III ADDL.CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR
OS No: 1617/ 2023

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
M/s.Fortune Fabric Spa,Rep. by its Prop.Gadupudi Parimala. ..... Defendant
To.
M/s.Fortune Fabric Spa,Rep. by its Prop.Gadupudi Parimala,W/o. G.V.S.R.K Anand Kumar,Plot No.10, Block No.41, Phase-IV, Industrial Park, Guntur.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 26-09-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:26-09-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

DECLARATION

I,Pola Sunil,S/o.Pola Nageswara Rao, R/o.D.No.6-3-118,3rd line Donka Road, Arundelpet,Guntur, Guntur Dist., A.P. In my Aadhaar Card No.312270249527 my name was mentioned as POLA SUNIL and my Passport No.M8396399 name was mentioned as SUNIL POLA NAGESWARA RAO. I Declared that both names are one and same .

CHANGE OF NAME

I, PINNAKA VENKAT RATHNAM (OLD NAME) W/o PINNAKA RAMARAO, R/D No;4-15, Ommevaram,Uppugundur (post), Prakasam Dist-523186, A.P, India. Hence, I have Changed My Name to PINNAKA VENKATA RATNAM (New Name) hereafter My Name is Known As PINNAKA VENKATA RATNAM. The same old name is mentioned in the my passport with No;N0119408 will be chnaged to the new name.

దావాసమన్లు
IN THE COURT OF THE HON'BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION) :: GUNTUR
OS No: 1618/ 2023

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it's Chief Manager ....Plaintiff
And
Shaik Subhani, Prop. Subhani, Video & Photography and Camera Rental Services. ..... Defendant
To.
Shaik Subhani, Prop. Subhani, Video & Photography and Camera Rental Services, # 2-6-73, 3rd Line, Stambalagaruvu, Poleramma Street, Guntur-522006.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 06-10-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:06-10-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) సత్తెనపల్లి
ఇ.పి.నెం.36 /2017 ఇన్ ఓ.యస్ నెం 245/2015

బిట్వీన్
పులమాల నరేష్, తండ్రి కృష్ణారావు తాళ్లూరు గ్రామం.
..... డిహెచ్ఆర్
మరియు
1 .యలమా ఏడుకొండలు తండ్రి (లేటు)నరసయ్య
2.యలమా పుష్పావతి 45సంలు
భర్త (లేటు) ఏడుకొండలు
3.యలమా మల్లేశ్వరరావు 27 సంలు
తండ్రి (లేటు) ఏడుకొండలు వ్యవసాయం
4. యలమా మాధవరావు 25సంలు తండ్రి (లేటు) ఏడుకొండలు, సాఫ్ట్ వేర్ ఉద్యోగం
పై అందరూ 88తాళ్ళూరు గ్రామం క్రోసూరు మండలం పల్నాడు జిల్లా .... జెడిఆర్స్

పై నెంబరు ఇ.పి నందు 3.4వ జేడిఆర్స్ నకు అనేక పర్యాయములు పోస్టు ద్వారా ను మరియు కోర్టు ద్వారా వారికి నోటీసులు పంపినను వారు ఉద్దేశ్యపూర్వకంగా నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున వారికి (3,4, జేడిఆర్స్) పేపరు ప్రకటన ద్వారా శ్రీ కోర్టువారు నోటీసులు పంపుచూ పై ఇ పి నందు ది .12-09-2025 వాయిదా వేసినారు. వాయిదా రోజున ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గాని హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేని పక్షమున మీకు పరోక్షంగా తీర్మానించేదరని తెలియపరచటమైనది.

వాయిదా తేదీ : 12-09-2025
శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

ఇట్లు
కొల్లా వెంకటేశ్వరరావు
డిహెచ్ఆర్ తరుపు న్యాయవాది
సత్తెనపల్లి సెల్ నెం.9885541166

గుంటూరు నగరపాలక సంస్థ

"ఇ" ప్రొక్యూర్మెంటు టెండరు ప్రకటన

ఇ.టి. నెం 42 /2025-26 **తేది. 02-09-2025**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా టెండర్ పద్ధతిన రిజిష్టరు కాంట్రాక్టుదారుల నుండి టెండర్ కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement platform) వద్ద చూడవచ్చును.

"ఇ" ప్రొక్యూర్మెంట్ టెండర్ ఇ.టి. నెం.42 /2025-26

మొత్తం పనుల సంఖ్య	- 02
అంచనాలు మొత్తం	- 20,00,000/-
పని వివరములు	- రోడ్లు, కాలువలు, పైపులైన్లు మరియు ఇతర పనులు
టెండరు బిడ్లు కనపడు తేది	- 02-09-2025 ఉ॥ 10:30 గం॥లకు
టెండరు బిడ్లను వేయుటకు ఆఖరు తేది	- 06-09-2025 సా॥ 3:00 గం॥లకు
టెండరు బిడ్లను తెరచు తేది	- 06-09-2025 సా॥ 3.30 గం॥లకు

సం॥ సూపరింటెండింగ్ ఇంజనీర్,
నగరపాలక సంస్థ గుంటూరు

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం కొమెరపూడి గ్రామానికి చెందిన పాతూరి కొండలరావు తండ్రి నరసింహయ్య కు చెందిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి.సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెంబర్ 5452/2009 సంబంధించి య. 9.241/2సెంట్ల వ్యవసాయ భూమికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. ఆగస్టు 20వతేదీన కొమెరపూడి నుండి ఆటోలో సత్తెనపల్లి వస్తుండగా మార్గమధ్యంలో పోయినవి. దో దొరికిన వారు ఈక్రింది చిరునామాకు తెలియపరచ గలరు. స్వయంగా తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
పాతూరి కొండలరావు తండ్రి నరసింహయ్య
కొమెరపూడి, పల్నాడు జిల్లా సెల్ నెం. 9949000942

ఒరిజినల్ దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం, హరిశ్చంద్రపురం గ్రామ పంచాయితీ యేరియాలో చేరిన హరిశ్చంద్రపురం గ్రామ సర్వే నెం:129-A &129-Brల్లు దాఖలా ఏకఖండం య 2-00 శెంట్లు భూమిని దాసరి రంగయ్య గారు నా భార్య గల్లా మహాలక్ష్మి గారికి దఖలు పరచి అమరావతి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1 వ పుస్తకం ద.నెం: 428/1956 రుగా దఖలు దస్తావేజును నా భార్య గారైన గల్లా మహాలక్ష్మి గారి పేరున రిజిష్టరు చేయించి యున్నారు. నాభార్య గల్లా మహాలక్ష్మి ది21-04-2024 వ తేదీన మరణించియున్నారు .అప్పటినుండి నా భార్య పేరున వున్న సదరు పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజు నా ఆధీనములో ఉండియున్నది. సదరు ఒరిజినల్ దస్తావేజులను తీసుకొని ది.25-08-2025వ తేదీన హరిశ్చంద్రపురం గ్రామములోని మా ఇంటి వద్ద నుండి తుళ్ళూరు తహశీల్దారు వారి కార్యాలయమునకు ఆటోలో వెళుచుండగా మార్గ మధ్యములో సదరు దస్తావేజు ఎక్కడో జారీ పడిపోయినది. కనుక సదరు పైన తెలిపిన ద.నెం: 428/1956రు ఒరిజినల్ దస్తావేజు ఎవ్వరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియపరచ గలరు. ఫోన్ నెం: 9494536735

ఇట్లు
గల్లా వెంకటేశ్వరరావు అలియాస్ వెంకటేశ్వర్లు
S/o అప్పయ్య (లేటు), హరిశ్చంద్రపురంగ్రామం,
తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం, హరిశ్చంద్రపురం గ్రామ పంచాయితీ యేరియాలో చేరిన హరిశ్చంద్రపురం గ్రామ సర్వే నెం: 81-A1రు, 73-A1, 29-A &129-Brల్లు దాఖలా నాకు హక్కు కలిగి, నాపేరున అమరావతి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1 వ పుస్తకం ద. నెం: 487/1967రుగా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు ఒరిజినలున్నూ, అమరావతి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1 వ పుస్తకం ద. నెం:488/1967రుగా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు ఒరిజినలున్నూ మరియు దాసరి రంగయ్య గారు వారి జీవితానంతరం నాకు చెందవలయునని చెప్పి వ్రాయించి అమరావతి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 3 వ పుస్తకం ద. నెం: 11/1971 రుగా రిజిష్టరు చేయించిన వీలునామా ఒరిజినల్ అనగా పై మూడు ఒరిజినల్ దస్తావేజులను తీసుకొని ది 25-08-2025 వ తేదీన హరిశ్చంద్రపురం గ్రామములోని మా ఇంటి వద్ద నుండి తుళ్ళూరు తహశీల్దారు వారి కార్యాలయమునకు ఆటోలో వెళుచుండగా మార్గ మధ్యములో సదరు దస్తావేజులు వున్న కవర్ ఎక్కడో జారీపడిపోయినది. కనుక సదరు పైన తెలిపిన ద.నెం:487/1967 రు, ద.నెం: 488/1967రు, ద.నెం: 11/1971 (Book No. III) గల మూడు ఒరిజినల్ దస్తావేజులు ఎవ్వరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియపరచ గలరు . ఫోన్ నెం: 9494536735

ఇట్లు
గల్లా వెంకటేశ్వరరావు అలియాస్ వెంకటేశ్వర్లు
S/o అప్పయ్య (లేటు), హరిశ్చంద్రపురంగ్రామం,
తుళ్ళూరు మండలం,గుంటూరు జిల్లా

వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే , కమిటీ సభ్యులు

ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం

ప్రజాశక్తి-పల్నాడు

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మంగళవారం లింగంగుంట్ల పరిధిలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రోగులతో మాట్లాడి, అందుతున్న సౌకర్యాలు, సేవల గురించి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో ఆస్పత్రి అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. జిల్లా వైద్యశాలలో క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, నరసరావుపేట పట్టణంలోని వైద్య విధానం పరిషత్ హాస్పిటల్‌లోని మదర్ అండ్ చైల్డ్ బ్లాక్‌ను లింగంగుంట్లలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించాలని కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సమావేశంలో కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ కమిషనర్ జస్వంత్‌రావు, ఆస్పత్రి సూపరింటెండెంట్, కన్వీనర్ డాక్టర్ సురేష్, కమిటీ సభ్యులు మల్లికార్జునరావు, వెంకటసుబ్బమ్మ, డాక్టర్ పి. భారతీదేవి

రవళికి మొమెంటో అందజేస్తున్న రూతుమేరీ

జాతీయ బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు రవళి

ప్రజాశక్తి - వినుకొండ

ఆగస్టు 28నుండి 31వతారీకు వరకు ప్రకాశం జిల్లా చేవూరులో జరిగిన 11వ అంతర జిల్లాల బాల్‌బ్యాడ్మింటన్ జూనియర్ బాలికల విభాగంలో వినుకొండ జడ్పీ బాలికల హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి బండారు రవళి ప్రతిభ కనబరిచింది. ఈ నెలాఖరులో తమిళనాడులో జరిగే జాతీయ పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శైలజకుమారి తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు పీడీఎస్ రూత్ మేరీ, డి.మని కె.రేణుకను అభినందించారు. రవళికి పాఠశాల హెచ్‌ఎం మొమెంటో అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పింఛను సొమ్ము చోరీపై ఫిర్యాదు

ప్రజాశక్తి - ఈపూరు

పింఛన్ సొమ్ము చోరీ ఘటనపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి, డిఆర్డిఏ పిడిలకు ఫిర్యాదు చేసినట్లు ఎంపీడీవో వి. శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. మండలంలోని అగ్నిగుండాల గ్రామంలో ఈనెల 1వ తేదీన సచివాలయ ఏఎన్ఎం షేక్ బాజీ సైదా పింఛన్ సొమ్మును పంపిణీ చేసేందుకు తన పరిధిలో పని చేస్తున్న ఆశావర్కర్ కె.నాగరాణిని సహాయకారిగా ఏర్పాటు చేసుకొని పింఛన్ సొమ్ము పంపిణీ చేస్తుండగా తన బ్యాగులో రూ.50 వేల వ్యత్యాసం రావడంతో ఆశావర్కర్ చోరీ చేసినట్లు గుర్తించి ఆశావర్కర్ ను గట్టిగా నిలదీశానే. తాను చోరీ చేయలేదని వాదించడంతో గ్రామస్తుల సహాయంతో సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించగా నగదు చోరీచేసిన దృశ్యాలు రికార్డు అయ్యాయి. గ్రామస్తుల చొరవతో ఆశావర్కర్ నుండి చోరీ సొమ్మును రికవరీ చేసి పింఛన్ దారులకు పంపిణీ చేసినట్లు ఏఎన్ఎం తెలిపారు. ఆశవర్కర్ కె నాగరాణిపై తదుపరి చర్యలు నిమిత్తం ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - కారంపూడి

పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు మంగళవారం మండలంలో పలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, ఎరువుల దుకాణాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది పనితీరును సమీక్షించారు. ముందుగా కారంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ రోగులకు లభిస్తున్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. గర్భిణీలకు సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలనీ, ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన చికిత్స అందించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వం సూచించిన మెనూను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆదేశించారు. పాఠశా లలు, ఆరోగ్య కేంద్రాల్లో విధుల్లో అలసత్వం వహిస్తే తగిన కఠిన చర్యలు తప్పవనీ హెచ్చరించారు. కలెక్టర్ పర్యటనతో సిబ్బందిలో కొంత ఆందోళన కనిపించినా, స్థానిక ప్రజలు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కలెక్టర్ ప్రత్యక్షంగా వచ్చి సమస్యలు తెలుసుకోవడం అభినందనీయమని తల్లి దండ్రులు అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి చంద్ర కళ, గురజాల ఆర్డీఓ మురళీకృష్ణ, తహశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఇఒ రవి కుమార్, వైద్యాధికారి మౌనికవివిధ శాఖల అధికారులు ఉన్నారు.

పట్టణంలోని ఎరువుల గిడ్డంగులను కలెక్టర్ అరుణ్ బాబు మంగళవారం పరిశీలించారు. రైతులపై డీలర్లు చూపుతున్న నిర్లక్ష్యం, అక్రమ పద్ధతుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రికార్డులు సరిపోకపోవడం, స్టాక్ బోర్డులు ప్రదర్శించకపోవడం, యూరియాను వేరే ఎరువులతో లింకు చేసి విక్రయించడం, ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు ఎరువులు అమ్మడం వంటి అంశాలు వెలుగు చూశాయి. రైతుల కష్టాలను దోచుకోవడం అమానుషమనీ, అక్రమాల కు పాల్పడిన డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. డీలర్లు యూరియా కృత్రిమ కొరత సష్టించి రైతులను ఇబ్బంది పెట్టడం దుర్మార్గపు చర్య అన్నారు. పర్య వే క్షించాల్సిన వ్యవసాయాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తరచూ తనిఖీలు జరిపి రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

నాగార్జునసాగర్ పైలెట్ ఛానల్ వద్ద ఎన్ఎస్పి అధికారులు పరిశీలన

పైలట్ ఛానల్‌ను పరిశీలిస్తున్న ఎన్ఎస్పి అధికారులు

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు రాపర్లవారి చెరువుకు నీటిని తరలించేందుకు బొమ్మరాజుపల్లి సమీపంలోని నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాలువపై ఉన్న పైలెట్ ఛానల్‌ను ఎన్ఎస్పి డీఈ విజయలక్ష్మి బుధవారం సందర్శించారు. యువగళం పాదయాత్ర సమయంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు ఈపూరు చెరువుకు తాగు, సాగు నీటి కోసం శాశ్వత తూము ఏర్పాటు చేయాలని గోపువారిపాలెం గ్రామ స్తులు వినతిపత్రం అందజేశారు.ప్రభుత్వ చీఫ్‌విప్ స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చొరవతో సీఎంఓ కార్యాలయం నుంచి ఎన్ఎస్పి అధికారులకు ఆదేశాలు రావటంతో క్షేత్రస్థాయిలో పైలట్ చానల్‌ను అధికారులు పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తా మన్నారు. కార్యక్రమంలో ఏఈ ఖాదర్ ఎమ్ఐ ఏఈ కోటేశ్వరరావు, డీసీ చైర్మన్ గడిపూడి వేణు, పలనాడు జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, మండల అధ్యక్షులు రాపర్ల మురళి, సర్పంచ్ జి శ్రీనివాసరావు,గోపు వీరాంజనేయులు పాల్గొన్నారు.

లైన్‌మెన్ కుటుంబానికి న్యాయం చేయండి

కార్యాలయం ఎదుట బాధిత కుటుంబ సభ్యుల ధర్నా

ఎస్ఇ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, బాధిత కుటుంబం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కారంపూడి మండలం పెద కొదమగుళ్ల గ్రామానికి చెందిన విద్యుత్ లైన్‌మెన్ వర్ల సాగర్‌బాబుకు న్యాయం చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామ పరిధిలోని విద్యుత్ శాఖ ఎస్ఇ కార్యాలయం వద్ద బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా చేపట్టారు. ఏడిఏ యలమంద నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రెండేళ్ల కిందట మరో లైన్‌మెన్ ఎం.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ లైన్‌మెన్ పరబ్రహ్మాచారి సూచన మేరకు విద్యుత్ స్తంభం ఎక్కి 11 కెవి విద్యుత్ తీగెలకు సంబంధించిన మరమ్మత్తులు చేస్తున్న క్రమంలో సాగర్‌బాబు విద్యుత్ షాక్‌కు గురై స్తంభంపై నుంచి కింద పడిపోయాడన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న సాగర్‌బాబు విషయం బయటకు పొక్కకుండా వివిధ రకాల ఆస్పత్రుల్లో చూపించి చికిత్స కోసం కొంత ఖర్చు చేసి తర్వాత వదిలేశా రన్నారు. కాళ్లు, చేతులు పడిపోయి కిడ్నీలు దెబ్బతిని నడవ లేక తన పనులు సైతం చేసుకోలేక 30 ఏళ్లకే మంచానికి పరిమితం కావడంతో అతని కుటుంబం రోడ్డున పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలనీ, కుటుం బంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు ప్రసన్న కుమార్, బాబుజగజీవన్ రామ్ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.సురేంద్రబాబు, పిడిఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, షేక్ మస్తాన్ వలి, జి.రామకృష్ణ, ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. కోట నాయక్, బాధితుని కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ కరాటే పోటీల్లో రెంటచింతల బాలికకు స్వర్ణం

కోచ్ నవీన్‌కుమార్ గౌడ్‌తో లక్ష్మీ రోహితరెడ్డి

ప్రజాశక్తి- రెంటచింతల

బెంగళూరులో ఆగస్టు 30న నిర్వహించిన 4వ సౌత్ ఇండియా జోనల్ కరాటే పోటీలులో రెంటచింతలకు చెందిన గొంటు లక్ష్మీ రోహిత రెడ్డి బంగారు పతకాన్ని సాధించినట్లు కోచ్ నవీన్ కుమార్ గౌడ్ వెల్లడించారు. అండర్ 14 విభాగంలో రోహిత రెడ్డి బెంగళూరులోనే కోరుమంగళ ఇండోర్ స్టేడియం నిర్వహించిన ఈ పోటీల్లో దక్షిణాది రాష్ట్రాలు (ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక,కేరళ) రాష్ట్రాల నుంచి 24 మంది పాల్గొన్నారు గతంలో కూడా అండర్ 13 విభాగంలో 2024లో ఢిల్లీలో నిర్వహించిన పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన రోహితారెడ్డి ఆల్ ఇండియా జోనల్ పోటీలకు ఎంపికైనట్లు కర్ణాటక రాష్ట్ర కరాటే ఇన్చార్జి భార్గవ ప్రకటించారు గొంటు ఆదిరెడ్డి మనవరాలైన లక్ష్మీ రోహితారెడ్డి మెడల్ సాధించడం పట్ల గురజాల మాచర్ల ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శిల్పారామం చైర్మన్ చెరెడ్డి మంజులా రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

భరతముని అవార్డు అందుకున్న విద్యార్థులు

కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు భరతముని అవార్డు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని కె-రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు భరతముని అవార్డును అందుకున్నారని స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతనెల 31న హైదరాబాదులో తెలంగాణ సరస్వతి కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుచిపూడి ఫస్ట్-భరతముని అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్ లో కె-రిడ్జ్ స్కూల్ చెందిన సమంత, వినీషే, హర్షిణి, నిత్య,లాస్యాంజలి, - (7వ తరగతి), దీక్షిత - (6వ తరగతి), రాఘవర్షిణి, లాస్యశ్రీ - (5వతరగతి) అవార్డులను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ నాతాని, ప్రిన్సిపాల్ జి. బర్నబాస్, క్యాంపస్ ఇన్చార్జ్ కె. బాపూజీలు అవార్డును తెలుసుకున్న విద్యార్థులను, నృత్య ఉపాధ్యాయులు వెంకట్, జ్యోతిర్మయికాను అభినందించారు.

రేపు సెపక్‌తక్రా జిల్లా జట్ల ఎంపికలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పల్నాడు జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాలబాలికల జిల్లా జట్ల ఎంపికలు సత్తెనపల్లి మండలం నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 4వ తేదీన నిర్వహిస్తున్నట్లు పల్నాడుజిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ వడ్డెంపూడి పవన్ కుమార్ మరియు పి.శివరామకృష్ణ మంగళవారం తెలియజేశారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు 2011, జనవరి ఒకటవతేదీ తర్వాత జన్మించిన వారై ఉండాలని తెలిపారు. ఎంపికయిన క్రీడాకారులు ఈ నెల 12, 13 తేదీలలో అనంతపురం జిల్లా ఉరవకొండలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఇతర వివరాలకు 8712129398, 9985186556 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

రైతుసేవా కేంద్రం ద్వారా యూరియా

ప్రజాశక్తి - పెదకూరపాడు

పలు పోరాటాల ఫలితంగా పెదకూరపాడు గ్రామంలోని రైతు సేవా కేంద్రం-2 ద్వారా మంగళవారం రైతులకు యూరియా అందించారు. పాస్ పుస్తకంలోని విస్తీర్ణాన్ని బట్టి యూరియా ఇచ్చారు. ఎకరానికి ఒకటి, రెండు చొప్పున అందించారు. యూరియా కోసం రైతులు పెద్ద ఎత్తున క్యూ కట్టారు. ప్రైవేట్ ఎరువులు దుకాణానికి సంబంధించిన వ్యక్తి యూరియా పంపిణీ చేయడంలో కీలక పాత్ర పోషించారు. దీనిపై పలు విమర్శలు వచ్చాయి. పెదకూరపాడు లోని జీడిసిఎంఎస్‌లో కూడా రెండు లారీల యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయ శాఖ అధికారి కృష్ణయ్య తెలిపారు.

ఐక్య పోరాటాలతోనే హక్కులను సాధించుకోగలం

ఆశా కార్యకర్తలు మరో ఉద్యమానికి సిద్ధమవ్వాలని సిఐటియు పిలుపు

ప్రజాశక్తి - తెనాలి

ఐక్య పోరాటాలతోనే హక్కులను సాధించుకోగలమని సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. కొలకలూరు పీహెచ్‌సిని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి.రమణతో కలిసి మంగళవారం ఆయన సందర్శించారు. ఆశ వర్కర్లతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటంతోనే ఆశ వర్కర్ల వేతనాలు పెంపు సాధ్యపడిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఆశ వర్కర్లకు గ్రాట్యూటీ చెల్లింపుకు ఆమోదించిన విషయాన్ని, దాని నిబంధనలను వివరించారు. అంతేకాకుండా ఈ ఆశ యాప్ ద్వారా ఆశ వర్కర్ల హాజరు నమోదు చేసుకోవచ్చని, ఆశా వర్కర్ పరిధిలో వివరాలను యాప్‌లో నమోదు చేయవచ్చని, ప్రత్యేకంగా రికార్డులు నిర్వహించాల్సిన అవసరం లేదని, ఈ మేరకు జిల్లా వైద్యాధికారి ఆదేశించినట్లు చెప్పారు. ఆ ఉత్తర్వులకు అనుగుణంగా ఆశా వర్కర్లు నడుచుకోవాలని, ఏదైనా సమస్య ఎదురైతే యూనియన్ దృష్టికి తేవాలని చెప్పారు. దాదాపు ఆరేళ్ల క్రితం ఆశ వర్కర్ల వేతనాన్ని పెంచారని, ప్రస్తుతం నిత్యాసరాల ధరలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో వారి వేతనాలు కనీసం రూ.20వేలకు పెంచాలని, వారికి శాశ్వత ఉద్యోగులకు వర్తింపజేసే సాధారణ శెలవులు, ప్రసూతి శెలవు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు జి.రమణ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పని భారం పెరిగిందన్నారు. సమస్యలు ప్రభుత్వ దఅష్టికి తీసుకువెళతామని, ఆశా వర్కర్లు సమిష్టి బాధ్యతతో సహకరించాలని, సమస్యల పరిష్కారానికి మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొలకలూరు పిహెచ్‌సి ఆశ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులుగా ములక శివసాంబిరెడ్డి, అధ్యక్ష, కార్యదర్శు లుగా సుద్దపల్లి కవిత, వరలక్ష్మి, కోశాధి కారిగా వీర రాఘవమ్మను ఎన్నుకున్నారు.

ఆశ వర్కర్లతో మాట్లాడుతున్న నేతాజీ, రమణ, సాంబిరెడ్డి

యుపిహెచ్‌సీలో..

స్థానిక నందులపేట పట్టణ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి.ప్రియాంక మాట్లాడుతూ గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని తద్వారా రోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వవచ్చునని అన్నారు. కార్యక్రమంలో పట్టణ సబ్ యూనిట్ అధికారులు ఎస్ ఉమాకాంత్, ఎ.బాలచంద్ర మౌళి, డిపిఎమ్ఓ జంగం శ్యామ్, చింతల ప్రసన్న పుష్పలత, నాగేశ్వరమ్మ, సుమతి, కొండమ్మ, చంద్రమ్మ, ఆలా వేణుగోపాల్, ఎస్ శరత్ బాబు, రాణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని

ఐక్య పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోవడం సాధ్యపడుతుందని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.రమణ అన్నారు. ఆశా డే సందర్భంగా మంగళవారం పెదకాకాని లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో రమణ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటంతోనే ఆశా వర్కర్ల వేతనాలు పెంపు సాధ్యపడిందని గుర్తు చేశారు. సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతామని, ఆశా వర్కర్లు సమిష్టి బాధ్యతతో సహకరించాలని, సమస్యల పరిష్కారానికి మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడారు. అనంతరం పీహెచ్సీ కమిటీ ఎన్నుకున్నారు అధ్యక్షురాలుటీ సీతారామ ప్రధాన కార్యదర్శి కె.కుసుమకుమారి, ఉపాధ్యక్షులు కె.కీర్తి, సహాయ కార్యదర్శి టి.నాగలక్ష్మి, సహకార దర్శి కె.కుమారి, పి.రాణిసునీత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర

ఉద్యమాలతోనే హక్కులు సాధించు కోగలుగుతామని, ఆశ వర్కర్లు గుర్తించాలని సిఐటియు నాయకులు ములకా శివ సాంబిరెడ్డి తెలిపారు. మంగళవారం మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లు ఉద్దేశించి మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ భవిష్యత్తు పోరాటాలు నిర్వహించాలని ఆయన కోరారు. ఆశ వర్కర్ల మండల కమిటీ ఎన్నికల నిర్వహించగా శివలీల అధ్యక్షులుగా, ఎం.జయప్రద కార్యదర్శిగా, శేషారత్నం, పద్మ సాయి, శకుంతల ఉపాధ్యక్షులుగా, తిరుపతమ్మను కోశాధికారిగా ఎన్నికయ్యారు. మరో ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నామని శివసాంబిరెడి తెలిపారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఆశ వర్కర్లకు నెలకు 26 వేల రూపాయలు జీతంతో పాటు వారికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సిపిఎం నాయకులు జెట్టి బాలరాజు కోరారు. ఆషాడే సందర్భంగా మంగళవారం ఈ మని గ్రామంలోని పిహెచ్‌సి వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి.మాధవి, వై.ధనలక్ష్మి, రోజా, సామ్రాజ్యం, కుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు అన్నారు. మంగళవారం ఆశా డే ను పురస్కరించుకుని తుళ్లూరు ఆశా వర్కర్ల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగ్యరాజు మాట్లాడుతూ గతంలో చేసిన అనేక పోరాటాల ఫలితంగానే ఆశా వర్కర్లకు వయోపరిమితి 62 ఏళ్లకు పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్ లక్షా 50 వేలకు పెంచారని తెలిపారు. పోరాటం వల్లనే నిలిపివేసిన అమరావతి సామాజిక పెన్షన్ సాధించుకున్నామని తెలిపారు. సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు 31 డిసెంబర్, 2025 నుండి 4 జనవరి, 2026 వరకు జరుగుతున్నాయని, మహాసభల్లో ఆశాలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

3 విద్యుత్ సబ్‌స్టేషన్ల మంజూరు

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

మంత్రితో ఎమ్మెల్యే గళ్కా

గుంటూరు పశ్చిమ నియోజక వర్గానికి కొత్తగా మూడు విద్యుత్తు సబ్ స్టేషన్లను ఆ శాఖ మంత్రి మంత్రి గొట్టిపాటి రవి మంజూరు చేశారు. ఎమ్మెల్యే గళ్కా మాధవి వినతి మేరకు ఆయన అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తమ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు 33/11కె.వి. సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని తాను మంగళవారం ఆయనను కలసి వినతిపత్రం అందజేశానని వెంటనే మంత్రి స్పందించారని తెలిపారు. రాజధాని సమీపంలో ఉన్న గుంటూరు నగరం వేగంగా విస్తరిస్తోందని, భవిష్యత్తులో మరింత డిమాండ్ పెరగబోతోందని 24 గంటలు నిరంతరాయంగా మంచి వోల్టేజ్‌తో కరెంట్ సరఫరా అందించాలంటే కొత్త సబ్ స్టేషన్లు అత్యవసరమని తెలిపారు. ఏ.టి. అగ్రహారం, జెడ్.పి.కాంపౌండ్, సంపత్ నగర్‌లలో సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని కోరగా, వెంటనే మంత్రి గొట్టిపాటి రవి సబ్ స్టేషన్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. సబ్ స్టేషన్లు పూర్తికావడం ద్వారా గుంటూరు పశ్చిమలో వోల్టేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని ఎమ్మెల్యే గళ్కా మాధవి ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్మికులతో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి చింతల శ్రీనివాసరావు

పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

ప్రజాశక్తి -పత్తిపాడు

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పెండింగ్లో ఉన్న ఆరు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని యూనియన్ జిల్లా కార్యదర్శి చింతల శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు కె.ఆదినారాయణ స్థానిక పంచాయతీ కార్యదర్శి ఎస్.కె. కాజాని కలిసి డిమాండ్ చేశారు. ఈ విషయంపై స్పందించిన కార్యదర్శి గరిబ్ ఖాజా ఈరోజు ఒక నెల జీతం, ఆరో తేదీ రెండో నెల జీతం ఇచ్చి నెలాఖరులోపు మొత్తం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. మూడు నెలల క్రితం గ్రీన్ అంబాసిడర్లకు ప్రస్తుతం ఇస్తున్న 6000 రూపాయలకు అదనంగా నాలుగు వేల రూపాయలు ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్ రూపంలో చెల్లించాలని ప్రభుత్వం జీవో ఇచ్చినప్పటికీ ఇప్పటికీ ఆరు వేలు, మాత్రమే చెల్లిస్తున్నారని, ఏప్రిల్ చివరి నాటికి పూర్తి కావాల్సిన టెండర్ ప్రక్రియ చాలా పంచాయతీలు ఇప్పటికీ పూర్తి కాలేదని దీంతో కార్మికులు నామమాత్రంగా ఇస్తున్న వేతనాలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, అవి కూడా ఆరు నెలలు ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.థామస్, పి.రాజకుమారి, సిహెచ్.గౌరీ, కె.రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - కొల్లిపర

మండలంలోని అత్తోట గ్రామంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్మార్ట్ రేషన్ కార్డులను మంగళవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులను రేషన్ డీలర్ల వద్ద కానీ సచివాలయం సిబ్బంది వద్ద గాని తీసుకోవాలని తెలిపారు స్మార్ట్ కార్డుల ద్వారా నిత్యవసర వస్తువుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టబోతున్నామన్నారు సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు తప్పనిసరి అయిన నేపథ్యంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగపుణేశ్వరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఎర్ర వెంకయ్య నాయుడు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చేనేతను రక్షించండి.. కార్మికుల జీవన ప్రమాణాలను పెంచండి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

చేనేత వృత్తిని రక్షించండి.. కార్మికుల జీవన ప్రమాణాలను పెంచండి అని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ కోరారు. అక్టోబర్ 6, 7 తేదీలలో పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో జరిగే ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర 11వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా చేనేతకు సమగ్రమైన విధానాన్ని ప్రకటించాలని చేనేత కార్మికుల వలసలు, ఆత్మహత్యలు ఆపాలని రాష్ట్ర ప్రభుత్వం చేనేతకు 1000 కోట్లు కేటాయించాలనన్నారు. చేనేతపై జి. ఎస్.టి. పూర్తిగా రద్దు చెయ్యాలనీ లేదా రీయింబర్స్‌మెంట్ అమలు జరపాలని కోరారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు ప్రతి చేనేత కార్మికునికి చేయాలన్నారు. సహకార సంఘాలకు చెల్లించాల్సిన యారన్ సబ్సిడి, పావలావడ్డీ రిబేటు బకాయిలు వెంటనే చెల్లించాలని. 20 శాతం రిబేటు సంవత్సరం మొత్తం కొనసాగించాలని కోరారు. నేతన్న నేస్తం మగ్గం నేస్తున్న ప్రతి చేనేత కార్మికునికి ఇవ్వాలని, బోగస్ చేనేత సహకార సంఘాలను రద్దు చేసి, పనిచేస్తున్న సహకార సంఘాలను ప్రోత్సహించాలన్నారు. గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ స్కూల్సులో ఉచితంగా ఇస్తున్న యునిఫాం బట్టలు చేనేత మగ్గాల పై తయారు చేయించి బట్టలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ ఈ మహాసభలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకుల డోకుపర్తి రామారావు, కౌతరపు వెంకటేశ్వరరావు, చిట్టేల సీతారామాంజనేయులు, వుద్దంటి దుర్గారావు, బిట్రా రాంబాబు గడ్డం అజయ్ కుమార్, తాటిపాముల ఆదిశేషు, చిట్టేల జనార్ధనరావు, వెంగళ రామారావు, ఆనందం బాబ్జి, బిట్రా రాఘవయ్య పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

సిఐటియు అఖిలభారత మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఆలిండియా మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు వేముల దుర్గారావు తాడేపల్లి మండల ఆశా కార్యకర్తలను కోరారు. ఈ మేరకు ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి పీహెచ్సీ సెంటర్ వద్ద ఆశా కార్యకర్తలతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ 2025 డిసెంబర్ 31 నుండి జనవరి ఒకటి రెండు మూడు నాలుగు తేదీలలో విశాఖపట్నంలో సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల శ్రమ దోపిడీ చేసేందుకు, అనేక కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి వేశారన్నారు. కార్మికుల పొట్ట కొట్టే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గంపై పెట్టే నిర్బంధాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల కార్మికులు, శ్రామికులు ఐక్యంగా పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆశ వర్కర్ల మండల కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షురాలిగా ఎం. లక్ష్మీతిరుపతమ్మ, కార్యదర్శిగా కె.భారతి, మరో తొమ్మిది మంది కమిటీ సభ్యులుగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో కోలాంటి శ్యామల, వజ్రమ్మ, భారతి, జయలక్ష్మి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్సీ సెంటర్లో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు వేముల దుర్గారావు, మాట్లాడుతున్న సిఐటియు పట్టణ కార్యదర్శి బాలాజీ

ప్రజాశక్తి - మంగళగిరి

సిఐటియు జాతీయ మహాసభలు జనవరి 4వ తేదీన విశాఖపట్నంలో జరిగే బహిరంగ సభకు మంగళగిరి ప్రాంతం నుండి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి బాలాజీ అన్నారు. ఆశ వర్కర్ల సమావేశం మంగళవారం జరిగింది. బాలాజీ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ రద్దు పేరుతో కార్మిక హక్కులను కాలరాసే విధానాలను తీసుకువచ్చిందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. కార్మిక హక్కుల కోసం నిరంతరం పనిచేసేది సిఐటియు మాత్రమేనని అన్నారు. ఆటో రంగంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఆర్‌బిఐ గవర్నర్‌ను కలిసిన ఎంపి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ముంబైలో జరిగిన కేంద్ర ఆర్థిక కమిటీ బృందం అధ్యయన పర్యటనలో భాగంగా ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాను కలిసి రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఈలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై చర్చించినట్లు టిడిపి ఫ్లోర్ లీడర్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవ రాయలు తెలిపారు. ఈ మేరకు ఎంపి కార్యాలయం నుండి బుధవారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఎంఎస్ ఎంఈలలో వస్త్రాలు, రొయ్యలపై సుంకాల ప్రభావం, బ్యాంకింగ్ సిఫార్సులను అరికట్టే చర్యల గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈల బలోపేతానికి ఆర్‌బిఐ తీసుకోవాల్సిన చొరవ గురించి అభ్యర్థించారు. ఫైనాన్స్ కమిటీ బృందం మూడు రోజుల పర్యటనలో భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే రంగాలలో వాటాదారులతో విస్తృతమైన సంప్రదింపులు జరపటంతో పాటు, దేశ ఆర్థిక స్థితిస్థాపకత కోసం పలు సిఫార్సులను ఆర్‌బిఐ ముందు ప్రస్తావించినట్లు తెలిపారు.

పూడికతీత పనులు చేయిస్తున్న మున్సిపల్ కమిషర్ వేణుబాబు

పరిసరాల పరిశుభ్రత పాటించండి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని 5వ వార్డులలో ఆయన పర్యటించారు. మురుగునీటి కాలువలలో పూడుకుపోయిన చెత్తాచెదారాన్ని మున్సిపల్ సిబ్బంది తొలగించారు. పెరిగిన పిచ్చి, కంపచెట్లను నరికి వేశారు. కమిషనర్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని చెప్పారు. పూలకుండీలు, పాత టైర్లలో నీరు లేకుండా చూడాలన్నారు. చెత్తాచెదారాన్ని చెత్త కుండీలలో వేయాలని సూచించారు. పూడికతీత, పిచ్చిచెట్లు, మురుగును తొలగించినందుకు స్థానిక టిడిపి నాయకులు నర్ల రాముడు మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని వినతి

అధికారి నాగరాజుకు వినతిపత్రం ఇస్తున్న కాలనీ వాసులు

ప్రజాశక్తి - అమరావతి

అమరావతి పంచాయతీ పరిధిలో ఉన్న విజయసాగర్ బాబు కాలనీ ప్రధాన రహదారి వెంట కొబ్బెరబోండాలు. పిచ్చి మొక్కలు, వివిధ జంతువుల కళేబరాలు, గేదలు పేడ దిబ్బలతో నిండి దుర్గంధం వస్తుండడంతో ముక్కు మూసుకొని రావలసిన పరిస్థితి ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురుకుల పాఠశాలకి నిత్యం విద్యార్థులు, ఉపాధ్యాయులు అధికారులు వస్తుంటారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవట్లేదని ఆరోపిస్తున్నారు. కాలనీలో పందులు విహారయాత్ర చేస్తున్నాయనీ, వీటి వలన డెంగ్యూ, మలేరియా ఇతరత్రా వ్యాధులకు గురయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ పక్కనే ఆర్టీసీ బస్టాండు వద్ద చిట్ట అడవిని తలపించేలా ముళ్ళ చెట్లు ఉన్నాయనీ, ఈ ప్రాంతం అసాంఘిక కార్యక్రమాలకి, మందుబాబులకి నిలయంగా మారిందని తెలిపారు. ఆర్టీసీ అధికారులు ప్రతి సంవత్సరం శివరాత్రికి యాత్రికుల సౌకర్యార్థం ముండ్లకంప తొలగించేవారనీ, రెండేళ్లుగా కంప తొలగించలేదన్నారు. రాత్రిపూట విష పురుగులు ఇళ్లలోకి వస్తాయేమోనని భయంగా ఉందని చెబుతున్నారు. ఖాళీ స్థలాల్లో ముండ్ల కంపలు, ముళ్ళ చెట్లు, జమ్ము మొక్కలతో నిండిందన్నారు. నీరు పారుదల కాకపోవటం వలన వర్షాలు కురిసినప్పుడు చెరువును తలపిస్తున్నాయనీ, డ్రైనేజీ కాల్వలు లేక మురికినీరు అక్కడే నిల్వ ఉంటోందన్నారు. రాత్రి సమయాల్లో ప్రధాని రహదారిలో 6 నుండి 9 గంటల వరకు మందుబాబులు రోడ్లపైనే మద్యం సేవిస్తూ మహిళలు రాకపోకలకి ఇబ్బంది కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పంచాయతీ అధికారి నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. నాగరాజు మాట్లాడుతూ కాలనీ పరిసర ప్రాంతాల్లో పేరుకున్న చెత్తను తొలగించి బాధ్యులకు నోటీసులు ఇస్తామన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్‌కి పంచాయతీ పరంగా లెటర్ పంపిస్తామని హామీ ఇచ్చారు. వీరి వెంట ప్రజా సంఘాల కన్వీనర్ బి.సూరిబాబు తోకల సూరిబాబు పాల్గొన్నారు

గురుకులం నిర్మాణానికి టెండర్లు పూర్తి

ప్రజాశక్తి- రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలో గిరిజన సంక్షేమ గురుకులం నిర్మాణానికి టెండర్లు ప్రక్రియ పూర్తయిందని అసెంబ్లీ సమావేశాలకు ముందుగానే నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామీణ ఉత్కర్ష పథకం కింద రూ.4కోట్ల 10 లక్షల 90 వేలు మంజూరు చేసిందని పేర్కొ న్నారు. మిట్ట గుడిపాడు గ్రామంలోని కేజీబీవీ పాఠశాల ఎదురుగా 447/3 సర్వే నెంబర్‌లో 5 ఎకరాల స్థలాన్ని రెవిన్యూ అధికారులు గిరిజన సంక్షేమ గురు కులానికి స్వాధీనం చేశారు 12గదులతో డార్మెటరీ, 8తరగతి గదులు, కిచెన్, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు ఇప్పుడున్న ఎస్టీ హాస్టల్‌ను 2016లో గురుకులంగా మార్చా రని ఇరుకు గదుల్లో కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల నూతన భవన నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పూనుకుం దన్నారు. రెంటచింతలల్లోనే రేగులుమాన్యంలో నివసించే ఎస్టీలకు చెంచు, యానాది కులాలవారు పీఎం సన్మాన్ పథకం కింద గృహ నిర్మాణాలకు దరఖాస్తు చేసుకుంటే రూ. 3.39లక్షలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తాయన్నారు.

బాధ్యతుంటే జగన్ సెంబ్లీకి రావాలి : జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

వైసిపి అధ్యక్షుడు జగన్‌కు ఏమాత్రం ధైర్యం, కనీస బాధ్యత ఉన్నా త్వరలో జరిగే శాసనసభ సమావేశాలకు రావాలని, సీఎం చంద్రబాబు సవాల్‌కు సమాధానాలు చెప్పాలన్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ప్రజాస్వామ్యంలో ఎంతో నమ్మకంతో ప్రజలు ఓటుతో ఎన్నుకున్న ప్రతినిధులు అసెంబ్లీకి రావడం ప్రాథమిక విధి అని.. కానీ విపక్షనేత జగన్ మోహన్ రెడ్డి రాకపోవడమే కాకుండా 11 మంది ఎమ్మెల్యేలను అసెంబ్లీని పూర్తిగా దూరంగా ఉంచటం బాధాకరమన్నారు. జగన్‌కు ముఖ్యమంత్రి సవాల్ నేపథ్యంలో మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. ప్రజల తరపున మాట్లాడటం, ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి, సంక్షేమంపై చర్చించేందుకు అసెంబ్లీ సరైన వేదిక అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికలు, బాబాయ్ వివేకా హత్య కేసు ఏ అంశంపై అయినా సభలో చర్చకు రావాలన్నారు. ప్రజలు ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించింది సభలో వారి తరపున గళం వినిపించాలని గానీ, పారిపోయే నాయకుల్ని కాదన్నారు. ఇకనైనా జగన్ సభకు రావాలని, అలాకాక మౌనంగా ఉంటే కూటమి ప్రభుత్వం మంచిపాలనను అంగీకరిస్తూ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అన్నారు. శాసనసభకు వచ్చి సమస్యలు లేవనెత్తడం, చర్చించడం ప్రతిపక్ష నేత ధర్మం అన్న జీవీ జగన్ దానిని కూడా పక్కనబెట్టి జగన్ రాజకీయ నాటకాలు ఆడుతున్నారని ప్రజలు గమనిస్తున్నారన్నారు.

ఇస్సపాలెంలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

లాభసాటి వ్యవసాయంపై వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు రైతులను చైతన్య పరచడంతో పాటు రైతులు సాగు చేస్తున్న పంటలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడమే పొలం పిలుస్తుంది కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఏడిఏ కెవి శ్రీనివాసరావు అన్నారు. నరసరావుపేట మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో మంగళవారం రైతులు సాగు చేసిన పత్తి పొలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించగా పత్తిలో గులాబిరంగు పురుగు ఉధృతి గుర్తించి సమగ్ర యాజమాన్య చర్యలు వివరించారు. అనంతరం గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏడిఏ శ్రీనివాసరావు రైతులతో మాట్లాడుతూ డ్రోన్‌లతో పంటలపై పురుగు మందుల పిచికారి విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఐశాంతి, డాట్ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ఎం.నగేష్, వ్యవసాయ విస్తరణాధి కారి కె.బ్రహ్మయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు జాహ్నవి రైతులు పాల్గొన్నారు.

నాగన్నకుంటలో భారీ అన్నదానం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి 22వ వార్డులోని నాగన్న కుంట, బ్రహ్మం గారి గుడి వద్ద, సర్వసిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నారికేళ్ళ మహాగణపతి విగ్రహం వద్ద మంగళ వారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 10వేలమందికి అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి యెలినేడి రామస్వామి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షులు మస్తాన్ వలీ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మల్లాల నరసయ్య,శగారపు వీరాంజనేయులు తోటరోశయ్య పులి బండ్ల నారాయాణ మల్లాల స్వామి, శివశంకర్ పాల్గొన్నారు

62 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - క్రోసూరు

పల్నాడు జిల్లా క్రోసూరు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం జాబ్ మేళాను నిర్వంహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఉపాధి కల్పనాధికారి రవీంద్ర నాయక్ మాట్లాడుతూ జాబ్‌మేళాకు 10కంపెనీలు వచ్చాయన్నారు. 183మంది నిరుద్యోగులు హాజరుకాగా అందులో 62 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. జాబ్‌మేళాకు ముఖ్య అతిధిగా విచ్చేసిన గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి.వి. రమాదేవిఉద్యోగాలకు ఎంపికైన వారిని అభినందించారు. గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల స్కిల్‌హబ్ కోఆర్డినేటర్ బి.అంజి రెడ్డి, రామకృష్ణ రెడ్డి, వీరంజినేయులు, రమ్యా కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు, కళాశాలసిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు

ప్రజాశక్తి - పల్నాడు విలేకర్లు

మాచర్లలో వైఎస్ఆర్‌కు నివాళి అర్పిస్తున్న నాయకులు

క్రోసూరు నాలుగురోడ్ల కూడలిలో పెదకూర పాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలసి నివాళులు అర్పించారు. వైసీపీ మండలాధ్యక్షుడు వి.అప్పారావు జడ్పీటీసీ జమీలాగపూర్ షేక్‌ఖాదర్, టి. అప్పి రెడ్డి, ఎ.కోటిరెడ్డి, రోశిరెడ్డి, పి. కోటయ్య, పి. శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ సి. పెద్దబాబు పాల్గొన్నారు. పేదల గుండెల్లో చెరిగిపోని జ్ఞాపకం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని పల్నాడు జిల్లా వైయస్ ఆర్‌సిపి అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి పిన్నెల్లి రమా అన్నారు. పిన్నెల్లి రమా, పార్టీ నాయకులు, కార్యకర్తలు మాచర్ల బస్టాండ్ సెంటర్లో ఉన్న వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాచర్ల మండలంలోని విజయపురి సౌత్ గ్రామంలోని వైసిపి మాచర్ల మండల ప్రధాన కార్యదర్శి తంగిరాల రామిరెడ్డి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కారంపూడిలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద కారంపూడి వైసిపి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. నాయకులు కొమ్ము. చంద్రశేఖర్, అక్బర్ జానీబాషా, బొమ్మిన. అల్లయ్య, ఆరిఫ్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైసిపి నాయకులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా వైసిపి కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి పట్టణ సమీ పంలో లింగంగుంట్ల గ్రామ పరిధిలోని వైసిపి జిల్లా కార్యాలయంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముప్పాళ్ళ మండలం చాగంటివారి పాలెం గ్రామంలో నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, గ్రామ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.వినుకొండ పట్టణంలో వైసిపి కార్యాలయంలో డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు, వైసిపి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మార్కాపురం రోడ్డులోని చెక్పోస్ట్ వద్ద వైయస్సార్ గ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వినుకొండ పట్నంతోపాటు వివిధ గ్రామాల్లో నిర్వహించిన వైయస్సార్ వర్ధంతి వేడుకల్లో బ్రహ్మానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయండి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కఋషి చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు, అఖిల భారత మాల సంఘాల జేఏసీ చైర్మెన్ ఉప్పులేటి దేవిప్రసాద్ అన్నారు. స్థానిక మాలమహానాడు అధ్యక్షుడు బొబ్బిలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విజయపురిసౌత్‌లో మంగళవారం నిర్వహించిన మాలల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దేవి ప్రసాద్ స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక మాలమహానాడు చీఫ్‌అడ్వైజర్ కాంట్రా క్టర్ లక్ష్మయ్య, మాలఐక్య సేవాసమితి అధ్య క్షుడు స్టాలిన్‌బాబు, హైకోర్టు అడ్వకేట్లు గుర్రంరామారావు, కె.కిషోర్ బాబు, ఆర్పీఐ స్టేట్ సెక్రటరీ పిల్లి రాజు, పురాణం శ్రీను, చింతమల్ల శ్రీను, మీసాల వెంకటేశ్వర్లు, పిల్లి రాజబాబు, కట్టారాజు, వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి-పల్నాడు విలేకర్లు

సత్తెనపల్లిలో కేక్ కట్ చేస్తున్న పవన్‌కళ్యాణ్ అభిమానులు

ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సత్తెనపల్లి సాయికృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పగడాల కన్‌స్ట్రక్షన్స్, నీడ్స్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో మంగళవారం రాజు పాలెం మండల కేంద్రంలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. వైద్య శిబిరంలో డాక్టర్ రంగరాజు సాయికృష్ణ సుమారు 200 మందికి వైద్య పరీక్షలు చేసి వివిధ వ్యాధులు పట్ల అవగాహన కల్పించారు. అనంతరం రాజుపాలెం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ని కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకుడు బత్తుల బాబురావు ఆధ్వర్యంలో రింగ్ రోడ్ ఆంజనేయ స్వామి ఆలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు పార్టీ కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్క్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథులుగా హాజరైన జనసేన నాయకులు బత్తుల బాబురావు, బుసా రామాంజనేయులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, పార్టీ నాయకులు ఐ నేత్రదానం కోసం తమ పేర్లు నమోదు చేసుకొన్నారు. జన్మదిన వేడుకల్లో జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్, ట్రైనింగ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మాచర్ల ఎస్‌కేబీ ఆర్ కళాశాలలో ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, జిల్లా నైపుణ్యాధికారి జి.తమ్మాజీరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె లక్ష్మి కుమారి మంగళవారం తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 12 వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మాచర్ల నియోజకవర్గ పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు, పదవతరగతి, ఆపైన చదువుకుని, 15 నుంచి 45 సంవత్సరాల వయసు గల వారు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు. కోర్స్ కాల వ్యవధి 2 నెలలని, శిక్షణ పూర్తి అయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా రని చెప్పారు. వివరాల కొరకు 7842747682 నెంబర్‌ని సంప్రదించాలని సూచించారు.

273వ రోజుకు చేరిన దీక్ష లు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 273వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను కె.స్టీవెన్, షేక్ సుభాని, డి.నాగేశ్వరావు, బి.అంకయ్య, ఎం.ఆశీర్వాదం ప్రారంభించారు. దీక్షలలో వేముల రోజా, వేముల రమణమ్మ, డి.నాగమల్లేశ్వరి, మొలక శారదా, డి.సువర్ణకుమారిలు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో తుపాకుల నాగేశ్వరావు, ఎం.గురవయ్య, ఎన్.సుబ్బారావు, వై.సాంబశివరావు, షేక్ ఇస్మాయిల్, వై.సుబ్బారావు, వేము రిబ్కా, మహిళలు పాల్గొన్నారు.

రూ.5 లక్షలు బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి - తుళ్లూరు

స్థానిక వడ్డెర కాలనీకి చెందిన టిడిపి కార్యకర్త మల్లా ఏడుకొండలు (30) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అతనికి టిడిపి సభ్యత్వం ఉండడంతో ఇన్స్యూరెన్స్ డబ్బులు రూ.5,00,000లు ఏడుకొండలు భార్య ఏసమ్మ ఖాతాలో జమ చేయటం జరిగిందని గ్రామ టిడిపి అధ్యక్షులు కాటా అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎంపి, కేంద్ర మంత్రి పెమ్మసానికి కృతజ్ఞతలు తెలిపారు.

రక్తదానం చేస్తున్న పవన్ అభిమానులు

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

రక్తదానం ప్రాణదానంతో సమానమని జనసేన పార్టీ తాడికొండ ఇన్‌చార్జి బేతపూడి విజయ్ శేఖర్ అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకను పురస్కరించుకొని మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జి జి హెచ్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమం జరిగింది. విజయ శేఖర్ మాట్లాడారు. శిబిరానికి ఫిరంగిపురం జనసేన యూత్ నుంచి యువకులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు. రక్తదానం చేసిన వారిలో సందీప్, సామ్యూల్ రాజు, కళ్యాణ్, పవన్, బాలకిరణతో పాటు 50 మంది యువకులు పాల్గొన్నారు. డాక్టర్ రామ నాయక్, డాక్టర్ శివరామకృష్ణ, సిబ్బంది రక్త నమూనా సముదాయాన్ని సేకరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బందనాథం జ్యోతి, మేడికుండూరు పార్టీ అధ్యక్షులు రాచర్ల నాగబాబు తదితర నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చేబ్రోలు, వడ్లమూడిలో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - చేబ్రోలు

మంగళవారం చేబ్రోలు, వడ్లమూడి రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.ప్రియదర్శిని మాట్లాడుతూ కౌలు రైతులకు, కార్డుల యొక్క ప్రాముఖ్యత గురించి వివరాలు తెలియజేశారు. అలానే 'ఈ' పంట నమోదు గురించి రైతులు కు అవగాహన కల్పించారు. వరిలో వచ్చే తెగుళ్ళు, కలుపు నివారణపై వ్యవసాయ సిబ్బంది ద్వారా మరింత అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

8న యోగా శిక్షణా శిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలో నూతన యోగ శిక్షణా శిబిరం ఈనెల 8వ తేదీ సోమవారం ఉదయం 5.30 గంటలకు పట్నంలోని శ్రీ మార్కండేయ పద్మశాలీయ కళ్యాణ మండపంలో ప్రారంభమవుతుందని మంద్రు శ్రీనివాస్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ శిబిరాన్ని శ్రీ వేంకటేశ్వర యోగ సేవా కేంద్రం ప్రధాన కేంద్రం, మంగళగిరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. నాలుగు వారాలపాటు కొనసాగే ఈ శిక్షణా శిబిరంలో మొత్తం 42 రకాల యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన పద్ధతులు నేర్పబడనున్నాయి. యోగ సాధన ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతతతో పాటు ఆనందమయ జీవనానికి దోహదం చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

నూతన పీఆర్సీని వెంటనే ప్రకటించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - చేబ్రోలు

నూతన పీఆర్సీని వెంటనే ప్రకటించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు కోరారు. మంగళవారం యుటిఎఫ్ చేబ్రోలు మండల కార్యాలయంలో ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కాలం అయినప్పటికీ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డి.ఎ.లను చెల్లించాలని కోరారు. పాఠశాలల్లో బోధనేతర కార్యక్రమాలను పెరిగిపోయాయని దానితో విద్యాబోధనకు సమయం హరించుకు పోతుందని విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మండల కమిటీ ప్రధాన కార్యదర్శి ఈనెల 13న జరిగే మధ్యంతర కౌన్సిల్లో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్య హాజరుకావాలని, భవిష్యత్‌లో పీఆర్సీ సాధన కోసం పాఠశాల అకడమిక్ సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ చేసే పోరాటాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి మండల కమిటీ సహాధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ గౌరవ అధ్యక్షులు ఐ.శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్ సైదా, సిపిఎస్ కన్వీనర్ సహదేవుడు, కాంప్లెక్స్ కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా విలేకర్లు

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా జరిగాయి. మంగళగిరిలో జరిగిన వేడుకల్లో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు గంజి చిరంజీవి పాల్గొన్నారు. కేక్ కట్ చేశారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు కంకణాల శంకర్, మహిళా విభాగం నాయకురాలు బడే కోమలి పాల్గొన్నారు.



చేబ్రోలులో వేడుకలు

తెనాలిలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కేక్ కట్ చేశారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు రొట్టెలు దుప్పట్లు పంపిణీ చేశారు. పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోగిరెడ్డి మానసారెడ్డి, మాజీ కౌన్సిలర్లు జాకీర్ హుస్సేన్, హరిదాసు గౌరీ శంకర్, నాయకులు టి వెంకట రమణారావు, అమ్మిశెట్టి హరికృష్ణ, డి.కిరణ్ కుమార్, బి.యశ్వంత్, సాయి పాల్గొన్నారు.

ఈమని గ్రామంలో పవన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపారు. రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, ఎంపీపీ షేక్ జబీన్, డిప్యూటీ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య, దుగ్గిరాల యాడ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీ, మండల టిడిపి అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు, సాయి పాల్గొన్నారు.

పొన్నూరులో స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మార్కండేయ బాబు, జనసేన పార్టీ కార్యకర్తలు పవన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. పచలతాడిపర్రులో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య జనసేన రాష్ట్ర నాయకులు, గాదె వెంకటేశ్వరరావు జిల్లా అధ్యక్షుడు జనసేన నాయకులు పాల్గొన్నారు.

చేబ్రోలులో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వింధ్యశ్రీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అధినేత, సోలారాక్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ గట్టుపల్లి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన అభిమానులు నాయకులు కార్యకర్తలు వీర మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా విలేకర్లు

మాట తప్పని.. మడమ తిప్పని మహానేత వైఎస్.రాజశేఖరరెడ్డి అని పలువురు కొనియాడారు. ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామంలోని 4 ప్రాంతాలలో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాలు మంగళవారం ఘనంగా జరిగాయి. వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జి.సురేంద్ర, వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షులు అమర శివనాగేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు మిరియాల రాంబాబు, గ్రామ ప్రధాన కార్యదర్శి నలుపు రవితేజ, నాయకులు చాగంటి వెంకటరెడ్డి, కూరపాటి సాంబిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో వైఎస్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డి.రామకృష్ణారెడ్డి. మాజీ కౌన్సిలర్‌లు సింకా గంగాధర్ రావు, డి.విజయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరులో..

వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని పొన్నూరు పట్టణం, మండల పరిధిలోని పలుచోట్ల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ రూత్ రాణి హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడారు. మండల పరిధిలోని వెల్లలూరు పచ్చలతాడిపర్రు, జూపూడి, మనవ, నండూరు చింతలపూడి, ఆలూరు తదితర గ్రామాలలో వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడు పుట్లా సంపత్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.

పెదనందిపాడులో..

స్థానిక వై.ఎస్.ఆర్. విగ్రహానికి మండల వైసీపీ కన్వీనర్ షేక్ ఖాసింపీరా ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బలసాని కిరణ్ కుమార్ మాతృమూర్తి బలసాని మణెమ్మ, తనయుడు బలసాని కౌశిక్ కిరణ్



నివాళులర్పిస్తున్న తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా నాగయ్య, తదితరులు

పాల్గొన్నారు. పేదలు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు చెరుకూరి సాంబశివరావు, దివ్వి నాగయ్య, దాసరి పద్మారావు, కమ్మ సాంబశివరావు, దివ్వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో..

దుగ్గిరాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ వర్ధంతి నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ సలీం, రేమినిశెట్టి హనుమంతరావు, నెమలికంటి ఆదెమ్మ, శామ్యూల్, పి.సుభాని, షేక్ ముని, ఎ.వెంకటస్వామి, కె.కృష్ణారావు, జి.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

తుళ్లూరులో..

మండలంలోని దొండపాడులో వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాల రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి డైమండ్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు మైనేని నాగమల్లేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కాకుమాను బ్రహ్మయ్య పాల్గొన్నారు.

కొల్లిపరలో..

కొల్లిపరలో వైఎస్ వర్ధంది ఘనంగా నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేమవరం పద్మావతి గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక మండల పార్టీ అధ్యక్షులు కళ్ళ వెంకటప్ప రెడ్డి యువజన మండల పార్టీ అధ్యక్షులు ఇదా యశ్వంత్ రెడ్డి భీమవరపు శివకోటిరెడ్డి ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్మార్ట్ కార్డులు అందజేస్తున్న టిడిపి, జనసేన నాయకులు

కుంచనపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ ఆదేశాలతో మంగళవారం ఉదయం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లిలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. వీఆర్వో ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా టీడీపీ గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కుంచనపల్లి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మేకల రాజా, పసుపులేటి అశోక్, మేకల వాసు, గడ్డం మురళీకృష్ణ, తోటకూర ప్రవీణ్, నంగడ్డ గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఇప్పటంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

దివంగత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం ఎంటి ఎంసీ పరిధిలోని ఇప్పటం గ్రామంలో సోమవారం ఉదయం ఘనంగా జరిగింది. ముందుగా గ్రామంలోని వైయస్సార్ విగ్రహానికి వై.ఎస్.ఆర్.సి.పి. తాడేపల్లి మండల నాయకులు మున్నంగి వివేకానంద రెడ్డి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం వివేకానంద రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పాలన అందించడమే కాక, రాష్ట్ర అభివఅద్ధికి బాటలు వేశారని అన్నారు. సామాన్య మధ్య తరగతి పేద ప్రజలకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్య సదుపాయాలు కల్పించిన గొప్ప నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు వీరంకి ప్రవీణ్, లచ్చి తులసీదాస్, లచ్చి వెంకటేశ్వర్లు, ఎం వెంకటేశ్వరరావు, మోదుగుల బ్రహ్మ రెడ్డి, రెడ్డి బత్తుల సుబ్బారెడ్డి, మున్నంగి శివారెడ్డి తదితరులు వైయస్సార్‌కు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న చిరంజీవి యువసేన నాయకులు నాగేశ్వరావు

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 54వ జన్మదిన సందర్భంగా మంగళగిరి పట్టణ చిరంజీవి యువసేన నాయకులు వల్లంశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరిలోని శ్రీ కృష్ణ చైతన్య వృద్ధాశ్రమంలోని వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎంటిఎంసి ప్రధాన కార్యదర్శి బాణాల నాగేశ్వరరావు, బళ్ళ శ్రీనివాస్ నాయుడు, కాపరౌతు సుందరయ్య, కొర్నెపాటి శ్రీనివాస్ రావు, బి.శ్రీను, కె.డేవిడ్, సిహెచ్.గంగాధర్‌రావు, స్వర్ణకంటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందుకున్న క్యాడెట్లతో ప్రిన్సిపాల్, ఎన్‌సిసి అధికారులు

సెయింట్ ఆన్స్ విద్యార్థినులకు ఎన్‌సిసి 'బి' సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి - గుంటూరు

గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజిలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న 10(ఎ) ఆంధ్రాగర్ల్స్ బెటాలియన్ ఎన్‌సిసి క్యాడెట్లకు ఎన్‌సిసి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ డాక్టర్ సిస్టర్ సంధ్య.టి, ఎన్‌సిసి అధికారులు సుబేదార్ షేక్.ఇమామ్ చేతులమీదుగా బి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థినులను ప్రిన్సిపాల్ అభినందించి, దేశభక్తి, ప్రేమ, గౌరవం ఎప్పటికీ మరువకూడదని, ఎన్‌సిసి వల్ల కలిగే లాభాలు, నాయకత్వ లక్షణాలు, గౌరవ హోదా గురించి వివరించారు. కార్యక్రమంలో అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్ కె.సుస్మిత, హెచ్.వి.బాలశౌరెడ్డి విద్యార్థినులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

నగరాభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - గుంటూరు

జాతీయ స్థాయిలో స్వచ్ఛ సూపర్‌లీగ్ సిటీస్‌లో ఉత్తమ స్థానం సాధించిన స్ఫూర్తితో రానున్న కాలంలో గుంటూరును మరింత సుదరంగా తీర్చిదిద్దుకోవటంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. గుంటూరు సందర్శనకు గుజరాత్, ఇండోర్, చండీఘర్ నుండి అధ్యయన బఅందాలు వస్తున్న నేపథ్యంలో మంగళవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో కార్పొరేటర్లు, విభాగాధిపతులు, అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బందితో నగరంలో పారిశుధ్యం మెరుగుదలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరులో ఇంటింటి చెత్త సేకరణమ, హోం, క్లస్టర్, వర్మి కంపోస్టు తయారీ, కొబ్బరిబండాల ప్రోసెసింగ్ యూనిట్, వ్యర్థాల విభజన, తరలింపు వంటి అంశాలను ఆయా బృందాలు అధ్యయనం చేస్తాయన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి. శ్రీనివాసరావు, సి.హెచ్ శ్రీనివాస్, టి.వెంకటకఅష్ణయ్య, సిటీ ప్లానర్ రాంబాబు, ఇంచార్జ్ ఎస్ఈ సుందరరామి రెడ్డి, ఇంచార్జ్ ఎంహెచ్.ఓ రామరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్స్ యూనియన్ నగర మహాసభ జయప్రదం చేయండి

ప్రజాశక్తి - గుంటూరు

ఈనెల 4న జరిగే ఆశా వర్కర్స్ యూనియన్ నగర మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం గుంటూరులోని బొంగరాలబీడు, శారదాకాలనీ, రాజీవ్‌గాంధీనగర్, లాలాపేట లాంచెస్టర్ రోడ్డులోని అర్బన్ హెల్త్ సెంటర్లలో జరిగిన ఆషా డేలో శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ గతంలో ఆశలకు వేతనాలు పారితోషకం రూపంలో వచ్చేవని, యూనియన్ పోరాట ఫలితంగా నేడు జీతం రూ.10వేలు జీతం వస్తుందన్నారు. వీటితోపాటు ప్రసూతి సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రూప్ ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలు పోరాటాల ద్వారానే సాధించుకున్నామని చెప్పారు. భవిష్యత్తులో సమానపనికి సమాన వేతనం సాధించుకోవటానికి ఐక్యంగా ఉండాలన్నారు. నగర మహాసభలో ఆశలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పరిశ్రమల ఏర్పాటులో మహిళలను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - గుంటూరు

పరిశ్రమల ఏర్పాటులో మహిళలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అన్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాదుల ప్రణాళికలు సక్రమంగా అమలు కోసం డీఆర్డీఏను సమన్వయం చేసుకుంటూ సంబంధిత శాఖల అధికారులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన డీఆర్డీఏ- వెలుగు ఆధ్వర్యంలో జీవనోపాదుల కార్యక్రమాలు- ప్రణాళిక అమలుపై సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దటానికి వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా రాయితీతో కూడిన ఆర్థిక సహకారం అందిస్తున్నాయన్నారు. కేంద్రం లఖ్ పతీ దీదీ ద్వారా, రాష్ట్ర ప్రభుత్వం ఒన్

మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

ఫ్యామిలీ, ఒన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా స్వయం సహాయ సంఘాల్లోని మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ సేవా, తయారీ రంగాల్లో వ్యాపార సంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తున్నాయన్నారు. జిల్లాలో వ్యవసాయం, ఉద్యాన శాఖ, పశుసంశర్ధక శాఖ, పరిశ్రమల శాఖలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు, నాచురల్ ఫార్మింగ్ తదితర రంగాల్లో అవకాశం ఉన్నందున వీటిలో లాభదాయకమైన వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసేలా సంబంధిత శాఖల క్షేత్ర స్థాయి అధికారులు మహిళలను ప్రోత్సహించాలన్నారు.ఒన్ డిస్ట్రిక్ ఒన్ ప్రాజెక్ట్ ద్వారా ఎఫ్‌పీఓలు ఏర్పాటు చేసే క్లస్టర్లలోను, పరిశ్రమల్లోను మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డిఆర్‌డిఎ పీడీ టి.వి.విజయలక్ష్మి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వ శాఖలు వారి దగ్గర ఉన్న స్కీమ్స్, సబ్సిడీ స్కీమ్స్‌పై అవగాహన కల్పిస్తే జీవనోపాధులు అందిపుచ్చుకుంటారని అన్నారు. కొలకలూరులో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మించుకోవటానికి ఒక దాతచే ఎకరం పొలం కేటాయించారని, దీనిలో ఏపీఐఐసీ సహకారంతో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫిరంగిపురం మహిళామార్ట్ మాదిరిగా మిగిలిన అన్ని మండలాలో కూడా మార్ట్‌లు ఓపెన్ చేస్తున్నామని, అన్ని మండలాల్లో ఎఫ్‌పీఓలు రిజిస్ట్రేషన్‌కు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సైనిక సంక్షేమ నిధికి రూ.6,41,075లు అందించినందుకు జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి గుణశీల, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి డిఆర్‌డిఎ పీడీని ఏపీవోలను సర్టిఫికేట్, మెమోంటోతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజరు మహిపాల్ రెడ్డి, నాబార్డు డీడీఎం శరత్‌బాబు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ నిర్మాణానికి ఆమోదించటం హర్షణీయం

మాట్లాడుతున్న జేఏసీ నాయకులు భారవి

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు శంకర్ విలాస్ రైల్వే ఓబర్ బ్రిడ్జి కింద అండర్ పాస్ నిర్మాణానికి గుంటూరు నగరపాలక సంస్థ ఆమోదం తెలపటం హర్షణీయమని బెటర్ శంకర్ విలాస్ ఫ్లైఓవర్ సాధన సమితి నాయకులు ఎల్.ఎస్.భారవి అన్నారు. మంగళవారం అరండల్ పేట నిర్వహించిన విలేకరుల సమావేశంలో భారవి మాట్లాడుతూ కొంత కాలంగా జెఎసి చేసిన సూచనలకు అనుగుణంగా, ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకొని అండర్‌పాస్ నిర్మాణానికి ఆమోదం తెలపటంపై మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. తీర్మానంతో సరిపెట్టకుండా అది సాకారం అయ్యే వరకూ కృషి చేయాలని, రైల్వే అనుమతుల కోసం కేంద్ర మంత్రి సాయంతో చర్యలు తీసుకొని, నిర్మాణం చేపట్టాలని కోరారు. అదే విధంగా జెఎసి కోరుతున్న ఇతర సవరణలపై సానుకూలంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నిర్మాణం ప్రారంభించిన ఆరు నెలలపాటు బ్రిడ్జి కూల్చకుండా రాకపోకలకు అనుమతి అధికారులు చెప్పారని, కానీ నెల రోజుల్లోనే కూల్చివేశారన్నారు. రైల్వే బోర్డు అనుమతి కూడా రాకుండానే కూల్చివేశారన్నారు. రోడ్డు విస్తరణలో నష్టపోతున్న యజమానులకు ఇంత వరకూ పరిహారం ఇవ్వలేదని, వారికి అనుకూలంగా ఇచ్చిన కోర్టు ఉత్తర్వులను కూడా గౌరవించకుండా స్వచ్ఛందంగా తొలగించుకోవాలని బెదిరింపు ధోరణిలో నోటీసులు ఇవ్వటం సరికాదన్నారు. ప్రజలందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని అన్ని రకాల అనుమతులు తీసుకొని ముందుకు వెళాల్లని, అలాగైతూ నిర్మాణం సజావుగా సాగుతుందని అన్నారు. విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకులు ఆడిటర్ పివి మల్లికార్జునరావు, వల్లూరి సదాశివరావు, అవధానుల హరి, నడింపల్లి కమల్ కాంత్, గురుదత్, బెల్లంకొండ శ్రీనివాసరావు, పి.ఎస్.మూర్తి, యుగంధర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

అవులు రోడ్లపైకి వస్తే బందెలదొడ్డికి తరలిస్తాం : కమిషనర్

ప్రజాశక్తి - గుంటూరు

నగరంలో ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌కి తీవ్ర ఆటంకం కలిగిస్తున్న ఆవులు, ఎద్దులు, దూడలను ఈనెల 7వ తేదీ నుండి వెంగళాయపాలెంలోని జిఎంసి బందెల దొడ్డికి తరలిస్తున్నామని, ఆయా పశువుల యజమానులు రోడ్ల మీదకు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. పశువులు రోడ్లపైకి రావటం వల్ల వాహన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని చెప్పారు. కావున వాటిని బందెల దొడ్డికి తరలిస్తున్నామని చెప్పారు. బందెలదొడ్డికి తరలించిన పశువులను విడుదల చేయా లంటే అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించుకోవాలి

జిన్నాటవర్ సెంటర్ నుండి మణిపురం బ్రిడ్జి వరకు రోడ్డు, డ్రైన్లపై ఆక్రమణలు ఈనెల 6వ తేదీలోగా స్వచ్ఛందంగా తొలగించుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. లేని ఎడల జిఎంసి సిబ్బందే ప్రత్యేక బృందాలతో ఆక్రమణలను సమూలంగా తొలగిస్తారని చెప్పారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్ల విస్తరణ, డ్రైన్లలో మురుగుపారుదలకు ఆక్రమణలు తొలగింపు తప్పదని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

శిక్షణలో విద్యార్థులతో ఆల్‌టెరా ప్రతినిధులు

డిజిపిఎస్‌పై ఆర్‌విఆర్‌జెసిలో శిక్షణ

ప్రజాశక్తి - గుంటూరు

డిఫరెన్సియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం సాంకేతికత స్థల నిర్ధారణ, డేటా సేకరణలో ఖచ్చితమైన సమాచారన్ని త్వరితగతిన అందించటంలో విశేష ప్రాధాన్యత కలిగి ఉందని ఆల్‌టెరా సొల్యూషన్స్ రీజనల్ మేనేజర్ ఇంజినీర్ రమేష్ కొంచెండ అన్నారు. చౌడవరంలోని ఆర్‌విఆర్‌లో సివిల్ విభాగం ఆధ్వర్యంలో డిజిపిఎస్‌పై నిర్వహించిన శిక్షణలో రమేష్ హాజరై విద్యార్థులకు డిజిపిఎస్ సాంకేతికత ప్రాధాన్యతను తెలియజేస్తూ, డిజిపిఎస్ పరికరాలను ఉపయోగించి క్షేత్ర స్థాయిలో డేటాను సేకరించటం, ప్రాసెస్ చేయటంపై ఆచరణాత్మక శిక్షణ అందించారు. ఎఆర్‌సిజిఐఎస్, క్యూజిఐఎస్ వంటి సాఫ్ట్‌వేర్‌లపై విద్యార్థులకు ప్రాక్టికల్ నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. డిజిపిఎస్ ఆధారంగా స్మార్ట్‌సిటీలు, ట్రాన్స్‌పోర్ట్, వ్యవసాయం తదితర రంగాల్లో కొత్త ఆవిష్కరణల దిశగా విద్యార్థులు ఆలోచించాలని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని ఒక పేర్కొన్నారు. సాంకేతికత ఆధారంగా సివిల్ ఇంజినీరింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ,, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఆల్‌టెరా సొల్యూషన్స్ అసిస్టెంట్ మేనేజర్ ఆర్.గోపికృష్ణ, డాక్టర్ ఎ.ఎస్.ప్రసాద్, డాక్టర్ కృష్ణసాయి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

18, 19 తేదీల్లో దసరా సాంస్కృతిక ఉత్సవాలు

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ

దసరా పండుగ సందర్భంగా ఈనెల 18, 19 తేదీల్లో విజయవాడలో "హింసారహిత సమాజం పర్యావరణ పరిరక్షణ' అనే థీమ్‌తో దసరా సాంస్కఅతిక ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ బాధ్యులు వెల్లడించారు. విజయవాడ బాలోత్సవ భవన్‌లో మంగళవారం దసరా సాంస్కృతిక ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈసందర్భంగా నిర్వహణా కమిటీ బాధ్యులు మీడియాతో మాట్లాడుతూ 18న మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆడిటోరియంలో కోలాటాలు, వీధి నాటికలు, ఫ్లాష్ మాబ్, డప్పుల నఅత్యాలు జరుగుతాయని, 19న ఎంబివికె ఆడిటోరియంలో శాస్త్రీయ, జానపద ఇతర నృత్యాలు, రీల్స్, ఒక్క నిమిషం మోటివేషన్ స్పీచ్, అభ్యుదయ, దేశభక్తి జానపద గీతాల పోటీలు ఉంటాయని తెలిపారు. ప్రజాపాటకు నృత్య నీరాజనం, నవదుర్గలు, బొమ్మల కొలువు, దాండియా తదితర రూపకాలు ప్రదర్శింపబడతాయని పేర్కొన్నారు. ఈకళాశాలల విద్యార్థులు, యువతీ యువకులు, స్త్రీ పురుషులు 16 సంవత్సరాల పైబడినవారు పాల్గొనాలని సూచించారు. ప్రజా సంస్కృతిని ముందుకు తీసుకొచ్చేందుకు నగరంలోని పలు అభ్యుదయ సంఘాలు, కళాశాలలతో కలిపి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంస్కృతిక ఉత్సవాల్లో పోటీల్లో థీమ్‌కు అనుగుణంగా, అసభ్య, అశ్లీలత తావులేకుండా శాస్త్రీయ జానపద, వెస్ట్రన్ నఅత్యాలలోనూ, అభ్యుదయ దేశభక్తి జానపద గీతాలలోనూ పాల్గొనాలని, లఘునాటిక, వీధినాటిక, రీల్స్, ఫ్లాష్ మాబ్ పోటీల్లో సామాజిక అంశాలను జోడించాలని సూచించారు. పోటీల్లో పాల్గొనే వారు ఈనెల 10వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

దసరా సాంస్కృతిక ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణలో నిర్వహణా కమిటీ బాధ్యులు, వివిధ సంఘాలు, కళాశాలల ప్రతినిధులు

పోస్టర్ ఆవిష్కరణలో ఎంబివికె, సేఫ్, తరుణీతరంగాలు, భారత మహిళా మండలి, జన శిక్షణా సంస్థాన్, ఫోరంఫర్ ఆరిస్ట్స్ (మహిళ), స్పృహాప్తి ఆర్గనైజేషన్, ఇన్నర్వల్ (మిట్టాన్), వన్ ఎర్త్-వన్ లైఫ్, ఇన్నర్ వీల్ సన్ షైన్, నిర్భయ మహిళా మండలి బాధ్యులు కె.స్వరూపరాణి, ప్రవీణ, సుంకర అనీష్, వి.సత్యవతి, ఎం. శేషారత్నం, ఆర్.ఉషామాధవి, శ్రీలక్ష్మి దేవి, ఎ.సంధ్య, డి.పద్మ, ఇ.లీలాకుమారి, పి.బబితాజైన్, శ్రీకఅష్ణ సుజాత, పి.రత్నలక్ష్మీ, సిహెచ్.రాధారాణి, వి.ఎస్.కామేశ్వరి, పి.అరుణ, టి.మాధురి, జి.వాణి, ఆర్.శాంతిరెడ్డి పాల్గొన్నారు.